
అభ్యుదయం

RNI: TEL TEL /2019/12836

The Pride of Telugu national daily



Wanted Reporters

తెలుగు రాష్ట్రాల్లో
నియోజక వర్గాల వారిగా
విలేఖరులు కావలెను

తెలంగాణ :- 9700026263
ఆంధ్రప్రదేశ్:- 9885426263

పబ్లిషర్ :ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ బుధవారం 18-11- 2026 సంపుటి : 6 సంచిక : 270 ఎడిటర్ : ఆనంద్ రావు పేజీలు : 8 వెల : 3-00

చంద్రబాబు, లోకేష్‌ల పై వైఎస్ జగన్ ధ్వజం



- ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై చంద్రబాబు, లోకేష్ చెబుతున్నవన్నీ అబద్ధాలేనని జగన్ విమర్శ
- విద్యార్థుల భవిష్యత్తుపై చిత్తశుద్ధి ఉంటే బకాయిలు వెంటనే చెల్లించాలి
- విద్యాదీవెన, వసతి దీవెన బకాయిల చెల్లింపులో ఎందుకీ జాప్యం?
- ఫీజు రీయింబర్స్‌మెంట్ లెక్కల్లో పొంతన లేదంటూ ప్రభుత్వాన్ని నిలదీత
- తప్పుడు లెక్కలు, వక్రీకరణలు, దైవర్నాన్లు ఆపాలని డిమాండ్
- విద్యార్థులకు, ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది
- పిల్లల చదువులు, భవిష్యత్తుతో చెలగాటమాడొద్దని హితవు

2లో

జనసేన కేంద్ర కార్యాలయం అడ్డాగా 'రుక్మిణి కోట రహస్యం

- నిరుద్యోగుల రక్తం పిండి లండన్‌కు మనీ లాండరింగ్
- రూ.7 కోట్ల ఉద్యోగాల కుంభకోణంపై పవన్‌కళ్యాణ్ బాధ్యత వహించాలి
- ఈ కేసులో దళిత మహిళను బలిపశువు చేసే కుట్ర
- డీజీపీ, సీఎస్‌ల మౌనం వెనుక ఆత్యంతరం ఏమిటి?
- వైయస్సార్‌సీపీ అధికార ప్రతినిధి యనమల నాగార్జున యాదవ్



2లో

సమ్మక్క సాగర్ బ్యారేజీకి లైన్ క్లియర్

- 4.40 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణే ప్రధాన లక్ష్యం
- భూపాలపల్లి నియోజకవర్గంలో కొత్తగా 32,563 ఎకరాలకు సాగునీరు
- పలు జిల్లాలకు సాగు, తాగునీటి భద్రత కల్పించనున్న ప్రాజెక్టు



- ఎన్‌వోసీ త్వరలోనే ఇస్తామని ఛత్తీస్‌గఢ్ సీఎం హామీ
- అప్పటివరకు ఆగాల్సిన అవసరం లేదు.. నీటి నిల్వకు గ్రీన్‌సిగ్నల్
- ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్ సాయ్‌తో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ
- ఎల్‌నినో ప్రభావంతో నీటి కొరత ముప్పు ఉందని రేవంత్ వివరణ
- వెంటనే నిరభ్యంతర పత్రం ఇవ్వాలని విజ్ఞప్తి
- ముంపు భూములకు పరిహారం చెల్లిస్తామని తెలంగాణ హామీ
- ముంపు అధ్యయనానికి ఇప్పటికే రూ.9.88 కోట్లు చెల్లింపు
- ఐఐటీ ఖరగ్‌పూర్ నివేదిక ఆధారంగా ఉమ్మడి సర్వే
- గరిష్ఠ వరద ముంపునకూ పరిహారం ఇస్తామని స్పష్టీకరణ

హైదరాబాద్, **అభ్యుదయం**: ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తగ్గి తెలంగాణకు నీటి ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉందని రేవంత్ ఈ భేటీలో వివరించారు. అందుకే నిరభ్యంతర పత్రం(ఎన్‌వోసీ) వెంటనే ఇవ్వాలని కోరారు.దీనికి సాయ్ ఉదారంగా స్పందించారు. బీజాపూర్ జిల్లాలో ముంపు ప్రాంతాన్ని అంచనా వేసి, పరిహారం ఖరారు చేస్తూ ఎన్‌వోసీ జారీ ప్రక్రియను త్వరగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. రేవంత్‌రెడ్డి వెంట నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఉన్నారు. ఛత్తీస్‌గఢ్ పర్యాటక శాఖ మంత్రి రాజేశ్ అగర్వాల్, ఆ రాష్ట్ర సీఎస్ వికాస్ శీల్, ఇరు రాష్ట్రాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ములుగు జిల్లా తుపాకులగూడెం వద్ద 2017లో చేపట్టిన ఈ బ్యారేజీ నిర్మాణం 2021-22 నాటికే దాదాపు పూర్తయింది. అయినా ఛత్తీస్‌గఢ్ అనుమతి లేక ఐదేళ్లుగా పూర్తి స్థాయిలో నీటిని నిల్వ చేయలేక పోయారు.

మిగతా 2లో

సమ్మక్క సాగర్ బ్యారేజీ విషయంలో తెలంగాణకు ఉపశమనం లభించింది. ఎన్‌వోసీని త్వరగానే ఇస్తామని, అది వచ్చేదాకా ఆగాల్సిన అవసరం లేదని, బ్యారేజీలో నీళ్లు నింపుకోవడం మొదలుపెట్టవచ్చని ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయ్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి చెప్పినట్లు అధికార వర్గాలు తెలిపాయి.

పోటీ కాదు, సహకారమే మన భవిష్యత్తు



-యాక్ట్ ఈస్ట్' విధానంతో ఇరుపక్షాల మధ్య బంధం మరింత బలోపేతం
-వికసిత భారత్ 2047, ఆసియాన్ విజన్ 2045 లక్ష్యాలు కీలకం
-ప్రస్తుత ప్రపంచానికి శాంతి, స్థిరత్వం ఎంతో అవసరం
-ఆసియాన్ సదస్సులో ప్రధాని మోదీ

మిగతా 2లో



తెలంగాణలో కోటి కుటుంబాలకు రూ.5 లక్షల ఇందిరమ్మ బీమా అమలు

- ప్రతి కుటుంబానికి జీవిత బీమా భరోసా కల్పించాలని సీఎం ఆదేశాలు
- ప్రస్తుతం ఉన్న రూ.2 లక్షల జీవిత బీమా రూ.5 లక్షలకు పెంపు
- ప్రభుత్వ బీమా పథకాలన్నీ ఒకే గొడుగు కిందకు తీసుకురావాలని సూచన
- ప్రమాద బీమా ప్రయోజనాలు యథాతథంగా కొనసాగింపు
- అర్హులైన ఒక్క లబ్ధిదారుడినీ తొలగించొద్దని అధికారులకు స్పష్టం
- నవంబర్ 19న సిద్ధిపేట సభలో ఇందిరమ్మ బీమా దరఖాస్తుల విడుదల
- అదే సభలో ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రారంభం

- మిగతా 2లో పేజీలో





అక్వాన్ తుపాన్‌పై ప్రభుత్వం అప్రమత్తం

-తీరప్రాంత జిల్లాలకు హై అలర్ట్
- నెల్లూరుతుని మధ్య తీరం దాటే అవకాశం..
-ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
-హోంమంత్రి అనిత



తెలంగాణ పోలీస్ శాఖలో ప్రమోషన్లకు లైన్ క్లియర్..

- సీనియారిటీ వివాదాలు, కోర్టు కేసులతో నిలిచిన పదోన్నతులకు పరిష్కారం
- 1991, 1995, 1996 బ్యాచ్‌ల అధికారులతో డీజీపీ సీవీ ఆనంద్ ప్రత్యేక సమావేశం
- ఫేజ్-1, ఫేజ్-2 కింద ప్రమోషన్ ప్యానల్స్ సిద్ధం
- తక్షణమే భర్తీ చేసేందుకు 54 అదనపు ఎస్పీ పోస్టులు సిద్ధం
- 2027 ఆగస్టు నాటికి మరో 34 అదనపు ఎస్పీ పోస్టులు అందుబాటులోకి
- 12 మంది అదనపు ఎస్పీలకు నాన్ క్యాడర్ ఎస్పీలుగా పదోన్నతులు
- ఈ ప్యానల్ ఇయర్‌లో మరో 10 నాన్ క్యాడర్ ఎస్పీ పోస్టుల కేటాయింపు

2లో

సమ్మక్క సాగర్ బ్యారేజీకి లైన్ క్లియర్

విష్ణుదేవ్ సాయ్ సానుకూల స్పందనను పెద్ద ముందడుగుగా అధికారులు భావిస్తున్నారు. బ్యారేజీని పూర్తిస్థాయిలో నిర్వహించేందుకు అనుమతి కోసం తెలంగాణ కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ)ను ఆశ్రయించింది.జలాశయం వల్ల పొరుగు రాష్ట్రంలోని రెవెన్యూ, అటవీ భూములు మునుగుతాయి కాబట్టి ఛత్తీస్‌గఢ్ నుంచి ఎన్‌వోసీ తేవాలని సీడబ్ల్యూసీ సూచించింది. గోదావరే ఇక్కడ ఇరు రాష్ట్రాల మధ్య సహజ సరిహద్దు. సమ్మక్కసాగర్ డీపీఆర్‌కు సీడబ్ల్యూసీలోని మిగతా విభాగాలన్నింటి నుంచి అనుమతులు వచ్చాయని రేవంత్ వివరించారు. ఎన్‌వోసీ వస్తే అంతర్రాష్ట్ర విభాగం క్లియరెన్స్, ఆ తర్వాత సాంకేతిక సలహా మండలి(టీఏసీ) అనుమతి లభిస్తాయని తెలిపారు. ఈ అధికారిక అనుమతులు ఇంకా రావాల్సి ఉంది. ప్రాజెక్టు నిర్మాణం పూర్తయినందున ప్రజాప్రయోజనాల దృష్ట్యా మిగిలిన అనుమతుల ప్రక్రియనూ వేగవంతం చేయాలని రేవంత్ కోరారు. అవసరమైతే షరతులతో కూడిన ఎన్‌వోసీ అయినా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

ముంపుపై భిన్న అంచనాలు

ఈ ప్రాజెక్టును తొలుత కాంతనపల్లి వద్ద ప్రతిపాదించారు. అక్కడ నిర్మిస్తే 11,408 ఎకరాల భూమి, 17 ఆదివాసీ గ్రామాలు మునిగిపోతాయని, భద్రత, మౌలిక వసతుల పైనా ప్రభావం పడుతుందని తేలింది. దాంతో ముంపును తగ్గించేందుకు నిర్మాణ స్థలాన్ని తుపాకులగూడెంకు మార్చామని తెలంగాణ వివరించింది. ఛత్తీస్‌గఢ్ కోరిన మేరకు ముంపు అధ్యయనం కోసం రూ.9.883 కోట్లను ఏప్రిల్‌లోనే చెల్లించామని, ఐఐటీ ఖరగ్‌పూర్ తన నివేదికను జూలై 30న ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వానికి సమర్పించిందని తెలిపింది. తెలంగాణ అధికారులు వెల్లడించిన నివేదిక వివరాల ప్రకారం ఛత్తీస్‌గఢ్‌లో సుమారు 33 ఎకరాలు ముంపునకు గురవుతాయి. గరిష్ఠ వరద వచ్చినా ముంపు 100 ఎకరాల లోపేనని, నదీగర్భాన్ని మినహాయిస్తే మునిగే ప్రైవేటు భూమి సుమారు 32 ఎకరాలేనని వారు చెబుతున్నారు.అయితే పూర్తిస్థాయి నీటిమట్టం(ఎఫ్‌ఆర్‌ఎల్) వద్ద బీజాపూర్ జిల్లాలోని తార్లగూడ సహా 2-3 గ్రామాల పరిధిలో సుమారు 300 హెక్టార్ల(దాదాపు 740 ఎకరాలు) రెవెన్యూ, అటవీ భూమి ప్రభావితమయ్యే అవకాశం ఉందని ఛత్తీస్‌గఢ్ జలవనరుల శాఖ అధికారి ఒకరు పీటీఐకి తెలిపారు. ఐఐటీ నివేదిక ఆధారంగా ఇరు రాష్ట్రాల అధికారులు ప్రస్తుతం ఉమ్మడి సర్వే చేస్తున్నారు. రెండు రాష్ట్రాలు అంగీకరించిన విధానంలో నిర్వాసితులుగా గుర్తించిన ప్రతి భూయజమానికీ పరిహారం చెల్లిస్తామని రేవంత్ చెప్పారు. ఛత్తీస్‌గఢ్‌లో అమల్లో ఉన్న చట్టాల ప్రకారం భూసేకరణ, పరిహారం, పునరావాసానికి అవసరమైన నిధులు ఇస్తామని ఆయన స్పష్టం చేశారు.

పట్టువదలని ప్రయత్నాలు

ఎన్‌వోసీ కోసం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పలుమార్లు సాయితో చర్చించారు. 2025 సెప్టెంబరు 22న నయా రాయ్‌పూర్‌లో, 2026 జూన్ 11న హైదరాబాద్‌లో, సెప్టెంబరు 4న న్యూఢిల్లీలో ఆయనను కలిశారు. రేవంత్‌రెడ్డి, ఉత్తమ్ 2025 జనవరి 18, మార్చి 3, జూలై 14, సెప్టెంబరు 14, డిసెంబరు 13 తేదీల్లో, 2026 జూన్ 11న ఎన్‌వోసీ కోసం లేఖలు రాశారు. చివరకు సీఎం స్వయంగా రంగంలోకి దిగి, గరిష్ఠ వరద ముంపునకూ పరిహారం ఇస్తామని ప్రకటించారు. దాంతో ఛత్తీస్‌గఢ్ సానుకూలంగా మారిందని అధికారులు చెబుతున్నారు.

4.40 లక్షల ఎకరాల స్థిరీకరణ

సమ్మక్కసాగర్ నిల్వ సామర్థ్యం 6.94 టీఎంసీలు(ఎఫ్‌ఆర్‌ఎల్ 83 మీటర్లు). శ్రీరాంసాగర్ రెండో దశ కింద 4.40 లక్షల ఎకరాలు, రామప్ప--పాకాల అనుసంధానం కింద 30 వేల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించడం దీని లక్ష్యం. భూపాలపల్లి నియోజకవర్గంలో కొత్తగా 32,563 ఎకరాలకు సాగునీరు అందించడంతో పాటు దారిలోని గ్రామాల తాగునీటి అవసరాలనూ తీర్చనుంది. ములుగు, సూర్యాపేట, జనగామ, నల్లగొండ జిల్లాల్లోని కరువు పీడిత, ఫ్లోరైడ్ ప్రభావిత, వెనుకబడిన, గిరిజన ప్రాంతాలకు ఈ ప్రాజెక్టు సాగు, తాగునీటి భద్రత కల్పించనుంది.

జనసేన కేంద్ర కార్యాలయం అడ్డాగా 'రుక్మిణి కోట రహస్యం'

తాడేపల్లి రాష్ట్రంలో వెన్నుపోటు పార్టీ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రోజుకో వివాదం, వారానికో కుంభకోణం వెలుగులోకి వస్తోందని, తాజాగా జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం కేంద్రంగా ఆ పార్టీ కీలక నేత రుక్మిణి కోట ఆధ్వర్యంలో రూ.7 కోట్ల ఉద్యోగాల కుంభకోణం బయట పడిందని వైయస్సార్‌సీపీ అధికార ప్రతినిధి వై.నాగార్జునయాదవ్ ధ్వజమెత్తారు. ఈ కుంభకోణానికి జనసేన అధ్యక్షుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ కచ్చితంగా బాధ్యత వహించాలని ఆయన తేల్చి చెప్పారు. ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులను మోసం చేయడమే కాకుండా, ఈ కేసులో ఒక సాధారణ దళిత మహిళ ధరణికృష్ణను పావుగా చేసి జనసేన నేతలు, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ శివశ్రీనివాస్, జనసేన ఉపాధ్యక్షురాలు కోట రుక్మిణి తప్పించుకోవాలని చూస్తున్నారని మండిపడ్డారు. అందుకే ఈ వ్యవహారంపై ఉన్నతస్థాయి విచారణ జరిపించాలని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన నాగార్జునయాదవ్ డిమాండ్ చేశారు.పాత సినిమాల్లో 'రాజకోట రహస్యం' చూశాం. ఇప్పుడు జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో 'రుక్మిణి కోట రహస్యం' అనే కొత్త ఉద్యోగాల కుంభకోణం తొంగి చూసింది. పవిత్రమైన దేవాదాయ శాఖ, పోలీస్ శాఖలలో ఉద్యోగాలు ఇస్తామని రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన నిరుద్యోగుల నుంచి ఏకంగా రూ.7 కోట్లు వసూలు చేసి మోసం చేశారు.

ఈ వ్యవహారంలో మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్‌లో 11వ తేదీ రాత్రి 9 గం.కు కేవలం 30 నిమిషాల వ్యవధిలో 1497, 1498 నంబర్లతో రెండు ఎఫ్ఐఆర్ లు నమోదయ్యాయి. ఒకటి పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కళ్యాణం శివశ్రీనివాస్ ఫిర్యాదుపై నమోదు చేయగా, మరొకటి పవన్ కళ్యాణ్ పర్సనల్ సెక్రటరీ, జనసేన కేంద్ర వ్యవహారాల శాఖ ఉపాధ్యక్షురాలు వెంకట నాగరుక్మిణి శ్వేత కోట ఫిర్యాదుతో నమోదు చేశారు. తమ వద్ద పనిచేసే ధరణి అనే మహిళ తమకు తెలియకుండానే సంస్థ పేరు వాడుకుని రూ.7 కోట్లు వసూలు చేసి లండన్‌కు పంపించిందని వారు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇది పూర్తిగా సత్యదూరం.

పోటీ కాదు, సహకారమే మన భవిష్యత్తు



న్యూఢిల్లీ, , భారత్ అభివృద్ధి, ఆసియాన్ దేశాల శ్రేయస్సు ఒకదానితో ఒకటి గాఢంగా ముడిపడి ఉన్నాయని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఇరుపక్షాల భవిష్యత్తును పోటీతత్వం కాకుండా సహకారం నిర్దేశించాలని ఆయన పిలుపునిచ్చారు. మనీలాలో జరిగిన 23వ ఇండియా-ఆసియాన్ సదస్సులో మోదీ ప్రసంగించారు.

భారత్, ఆసియాన్ దేశాలు కలిస్తే ప్రపంచ జనాభాలో దాదాపు నాలుగో వంతు ఉంటాయని మోదీ గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో మన భవిష్యత్తును పోటీతో కాకుండా సహకారంతో తీర్చిదిద్దుకోవడం చాలా అవసరమన్నారు. రాబోయే సంవత్సరాల్లో 'వికసిత భారత్ 2047', 'ఆసియాన్ కమ్యూనిటీ విజన్ 2045' మన ఉమ్మడి ఆకాంక్షలను సాకారం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.గత కొన్నేళ్లుగా తమ 'యాక్ట్ ఈస్ట్' విధానం భారత్-ఆసియాన్ సంబంధాలకు కొత్త ఊపునిచ్చిందని మోదీ తెలిపారు. తమ భాగస్వామ్యం కేవలం సాంస్కృతిక వారసత్వానికే పరిమితం కాకుండా, డిజిటల్, రక్షణ, అంతరిక్షం వంటి కొత్త రంగాల్లోకి విస్తరిస్తోందని వివరించారు. 2014 నుంచి ప్రజా సంబంధాలను బలోపేతం చేసేందుకు 100కు పైగా కార్యక్రమాలు చేపటామని, 250 క్విక్ ఇంపాక్ట్ ప్రాజెక్టులు ప్రారంభించామని, 10,000కు పైగా స్కిల్ బిల్డింగ్ స్కాలర్‌షిప్‌లు అందించామని పేర్కొన్నారు.ప్రస్తుతం ప్రపంచం అనేక సంక్షోభాలను ఎదుర్కొంటోందని, శాంతి, స్థిరత్వం గతంలో కంటే ఇప్పుడు ఎంతో అవసరమని మోదీ అన్నారు. ఈ నేపథ్యంలో 'మన భవిష్యత్తును కలిసి నిర్మించుకుందాం' అనే ఈ ఏడాది సదస్సు థీమ్‌కు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని చెప్పారు. ఈ సందర్భంగా, సదస్సును విజయవంతంగా నిర్వహించినందుకు ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు ఫెర్డినాండ్ రొమాల్డెజ్ మార్కోస్ జూనియర్‌కు మోదీ అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు.

తెలంగాణలో కోటి కుటుంబాలకు రూ.5 లక్షల ఇందిరమ్మ బీమా అమలు

హైదరాబాద్,
తెలంగాణలో కోటి కుటుంబాలకు ఇందిరమ్మ బీమా అమలు చేయాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా భరోసా కల్పించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ బీమా పథకాలన్నీ ఒకే గొడుగు కిందకు తీసుకురావలని సూచించారు. మంగళవారం సచివాలయంలో ఇందిరమ్మ బీమాపై అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుతం ఉన్న ప్రమాద బీమా ప్రయోజనాలు యథాతథంగా ఉండాలని పేర్కొన్నారు. అలాగే రూ.2 లక్షల జీవిత బీమాను రూ.5 లక్షలకు పెంచుతున్నట్లు ప్రకటించారు. అర్హులైన ఏ ఒక్క లబ్ధిదారుడినీ తొలగించొద్దని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.నవంబర్ 19వ తేదీన సిద్ధిపేట సభలో ఇందిరమ్మ బీమా దరఖాస్తు విడుదల చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. అదే సభలో ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రారంభించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని అర్హులైన మహిళలందరికీ ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయాలని సూచించారు. గ్రామస్థాయిలో బీమా దరఖాస్తులు అందుబాటులో ఉంచాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. చీరల పంపిణీలో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా అధికారులను హెచ్చరించారు. బీమా, చీరల పంపిణీ అంశంపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

గత రెండు తుపాన్లతో పోలిస్తే అక్వాన్ ప్రభావం ఎక్కువగా ఉండొచ్చు

.ఆ సమయంలో తీరం వెంబడి గంటకు 120 నుంచి 145 కిలోమీటర్ల వేగంతో పెనుగాలులు వీస్తాయని అధికారులు ఉప ముఖ్యమంత్రికి వివరించారు. తుపాను ప్రభావంతో నవంబర్ 19, 20 తేదీల్లో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు సంభవించే అవకాశముందని తెలిపారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, గత నెల రోజుల వ్యవధిలో అర్నబ్, మురసు తుపాన్లు రాష్ట్రాన్ని తాకాయని, అయితే వాటితో పోలిస్తే అక్వాన్ తీవ్రత చాలా ఎక్కువగా ఉండే సూచనలు కనిపిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. గత రెండు తుపాన్ల సమయంలో ప్రభుత్వం తీసుకున్న పటిష్ఠమైన చర్యల వల్ల ప్రాణనష్టం జరగలేదని, ఇదే స్ఫూర్తితో అక్వాన్ తుపానును ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు.రెడ్ అలర్ట్ ఉన్న జిల్లాల్లో యంత్రాంగం అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని, తీర ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల ప్రజలను తక్షణమే సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాస కేంద్రాల్లో



ఆహారం, తాగునీరు, వైద్య సదుపాయాలు నిరంతరం అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో వరి పంట చేతికి వచ్చే కీలక సమయంలో ఈ తుపాను రావడం దురదృష్టకరమని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. రైతుల పంట నష్టాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించేందుకు పంచాయతీరాజ్ సిబ్బంది క్షేత్రస్థాయిలో సహకరించాలని, కోతకు వచ్చిన పంటను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు రైతులకు అండగా ఉండాలని సూచించారు. గత తుపాన్ల ధాటికి రాష్ట్రంలో దాదాపు 520 కిలోమీటర్ల మేర గ్రామీణ రహదారులు దెబ్బతిన్నాయని, ప్రస్తుతం అక్వాన్ వల్ల రోడ్లపై చెట్లు విరిగిపడినా లేదా ఇతర నష్టాలు జరిగినా యుద్ధప్రాతిపదిక రాకపోకలను పునరుద్ధరించాలని ఆదేశించారు. విద్యుత్ స్తంభాలు నేలకొరిగితే వెంటనే విద్యుత్ పునరుద్ధరణ పనులు చేపట్టేలా ఆ శాఖతో సమన్వయం చేసుకోవాలన్నారు.మత్స్యకారులు ఎట్టి పరిస్థితుల్లోనూ వేటకు వెళ్లకుండా కఠిన నిబంధనలు అమలు చేయాలని, సామాన్య ప్రజలు కూడా బీచ్‌ల వైపు వెళ్లకుండా పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ఇటీవల తుపాను గాలుల్లో చిక్కుకుని తమిళనాడు మత్స్యకారులు ప్రాణాలు కోల్పోయిన విషాదకర సంఘటనను ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. ప్రజల ప్రాణరక్షణకే ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని, రెవెన్యూ, పోలీస్, విద్యుత్, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ విభాగాలతో సమన్వయం చేసుకుంటూ తుపాను ప్రభావం పూర్తిగా తగ్గేంత వరకు అధికారులంతా గ్రామాల్లోనే ఉండి పరిస్థితిని పర్యవేక్షించాలని పవన్ కల్యాణ్ ఆదేశించారు.

తెలంగాణ పోలీస్ శాఖలో ప్రమోషన్లకు లైన్ క్లియర్..

హైదరాబాద్, నవంబర్ 17: తెలంగాణ పోలీస్ శాఖలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పదోన్నతుల ప్రక్రియకు ఎట్టకేలకు మార్గం సుగమమైంది. సీనియారిటీ వివాదాలు, కోర్టు కేసుల కారణంగా నిలిచిపోయిన ప్రమోషన్ల చిక్కుముడిని విప్పేందుకు రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ స్వయంగా రంగంలోకి దిగారు. 1991, 1995, 1996 బ్యాచ్‌లకు చెందిన సివిల్ ఎస్ఐ (ప్రస్తుత డీఎస్పీలు) అధికారులతో ఆయన ప్రత్యేకంగా సమావేశమై కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

విడతల వారీగా ప్రమోషన్లు, పోస్టింగ్స్

సీనియారిటీ వివాదాలు, కోర్టు కేసులను సామరస్యంగా పరిష్కరించుకుని విడతల వారీగా పదోన్నతులు, పోస్టింగ్స్ ఇవ్వాలని డీజీపీ నిర్ణయించారు. ఇందులో భాగంగా ఫేజ్-1, ఫేజ్-2 కింద ప్రమోషన్ ప్యానల్స్‌ను సిద్ధం చేశారు. ప్రస్తుతం వెంటనే భర్తీ చేసేందుకు 54 అదనపు ఎస్పీ పోస్టులు సిద్ధంగా ఉన్నాయని, 2027 ఆగస్టు నాటికి మరో 34 అదనపు ఎస్పీ పోస్టులు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు.
వీటితో పాటు 12 మంది అదనపు ఎస్పీలకు నాన్-క్యాడర్ ఎస్పీలుగా పదోన్నతులు కల్పించనుండగా, ఈ ప్యానల్ ఇయర్‌లో మరో 10 నాన్-క్యాడర్ ఎస్పీ పోస్టులను కేటాయించనున్నారు.

ముఖ్యమంత్రి దృష్టికి ఏకాభిప్రాయం

కోర్టు కేసులు, సీనియారిటీ వివాదాలతో ప్రమోషన్లు మరింత ఆలస్యమైతే అధికారులందరికీ నష్టం వాటిల్లుతుందని డీజీపీ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు. ముఖ్యంగా పదవీ విరమణకు దగ్గరగా ఉన్న సీనియర్ అధికారులకు ఈ ప్రమోషన్లు ఎంతో కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు. ఎవరికీ ఎలాంటి అన్యాయం జరగకుండా, పూర్తిగా నిబంధనలు, అర్హతల ప్రకారమే పదోన్నతుల ప్రక్రియ ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో కుదిరిన ఏకాభిప్రాయాన్ని త్వరలోనే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, ప్రమోషన్ల ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తామని డీజీపీ తెలిపారు.

అక్వాన్ తుపాన్‌పై ప్రభుత్వం అప్రమత్తం

సమన్వయంతో పనిచేస్తూ ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అధికారుల సమాచారం ప్రకారం అక్వాన్ తుపాన్ మంగళవారం సాయంత్రానికి తీవ్ర తుపానుగా, ఎల్లుండి ఉదయానికి అతి తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉంది. శుక్రవారం మధ్యాహ్నం నెల్లూరు నుంచి తుని మధ్య తీరాన్ని దాటే సూచనలు ఉన్నాయని అధికారులు హోంమంత్రికి వివరించారు. తుపాన్ ప్రభావంతో గురు, శుక్రవారాల్లో కోస్తాంధ్ర జిల్లాల్లో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని, కొన్ని ప్రాంతాల్లో అత్యంత భారీ వర్షాలు, మరికొన్ని చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపారు. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడుతూ, గతంలో సమష్టి కృషితో రెండు తుపాన్లను సమర్థంగా ఎదుర్కొన్నామని, అదే స్ఫూర్తితో ప్రస్తుత తుపాన్‌ను కూడా ఎదుర్కొనేందుకు అన్ని శాఖల అధికారులు సిద్ధంగా ఉండాలని అన్నారు. విపత్తు సమయంలో ప్రభుత్వం ప్రజలకు పూర్తి భరోసా కల్పించాలని, క్షేత్రస్థాయిలో అధికారులు అందుబాటులో ఉంటూ పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. రానున్న నాలుగు రోజులపాటు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హోంమంత్రి విజ్ఞప్తి చేశారు. మత్స్యకారులు ఎట్టి పరిస్థితుల్లోనూ సముద్రంలో వేటకు వెళ్లరాదని స్పష్టం చేశారు. తీరప్రాంత ప్రజలు వాతావరణ పరిస్థితులను గమనిస్తూ అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా రైతాంగం వ్యవసాయ పనుల్లో ముందస్తు జాగ్రత్తలు పాటించాలని, కోతకు సిద్ధంగా ఉన్న పంటలను వర్షాలు, ఈదురుగాలుల నుంచి కాపాడుకునేలా రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు తగిన సూచనలు అందించాలని ఆదేశించారు. తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు యంత్రాంగం పూర్తి సంసిద్ధతతో ఉండాలని హోంమంత్రి అనిత స్పష్టం చేశారు.

చంద్రబాబు, లోకేష్‌ల మోసాలు, అబద్ధాలపై వైఎస్ జగన్ ధ్వజం

తాడేపల్లి : ఫీజు రీయింబర్స్‌మెంట్ అంశానికి సంబంధించి చంద్రబాబు, లోకేష్‌లు చెబుతున్న అబద్ధాలు, చేస్తున్న మోసాలపై వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు. చదువుకుంటున్న పిల్లలమీద, వారి భవిష్యత్తుమీద మీకు చిత్తశుద్ధి ఉంటే అబద్ధాలు, వక్రీకరణలు, తప్పుడు లెక్కలు ఆపి వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్ (విద్యాదీవెన), వసతి దీవెన బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై మీరు చెబుతున్న లెక్కలకు, ఒకదానితో మరొకటి పొంతన ఉందా? అంటూ ప్రశ్నించారు. ప్రజలకు, విద్యార్థులకు సమాధానాలు చెప్పాల్సిన ప్రతిసారీ ఈ అబద్ధాల అంకెలు, వక్రీకరణలు, డైవర్షన్లు ఎందుకు? అని నిలదీశారు.

ఇంటింటికీ యోగా'కు 12 సంస్థల తోడ్పాటు

అమరావతి, కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇంటింటికీ యోగా కార్యక్రమంలో భాగంగా 12 ప్రముఖ యోగా సంస్థలు రాష్ట్రవ్యాప్తంగా వివిధ రకాల సేవలు అందించేందుకు సంసిద్ధత వ్యక్తం చేశాయి. ఉచిత యోగా, ధ్యాన శిక్షణ, ఆరోగ్య అవగాహన తరగతులు, ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు నిర్వహించడంతోపాటు మహిళలు, చిన్నారులు, వృద్ధులు, యువత కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టేందుకు ఆసక్తి చూపాయి. ప్రత్యక్షంగా, ఆన్‌లైన్‌లో శిక్షణ ఇవ్వడం
యోగా కేంద్రాలు, శిక్షకులు, సేవకుల ద్వారా గ్రామాలు, పట్టణాల్లో సేవలు అందించడం, మధుమేహం, అధిక రక్తపోటు, స్థూలకాయం వంటి సమస్యలపై ప్రత్యేక యోగా పద్ధతులను పరిచయం చేయడం వంటి కార్యకలాపాలు చేపట్టేందుకు సిద్ధమని ప్రకటించాయి. పేరుతో ఏడాది పొడవునా కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రకటించారు. తదుపరి చర్యల్లో భాగంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ ఇటీవల ప్రముఖ యోగా సంస్థల ప్రతినిధులతో సమావేశమై ప్రభుత్వ ఆశయం అమలుకు తోడ్పాటు అందించాలని పిలుపునిచ్చారు.

ఇంజనీరింగ్ కనీస ఫీజు పెంపుపై అపెక్మా హర్షం

- ఇంజనీరింగ్ కనీస ఫీజు పెంపుపై ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాల హర్షం
- రూ.40 వేల నుంచి రూ.47 వేలకు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం
- తాత్కాలిక ఫీజు పెంపుపై ప్రభుత్వానికి అపెక్మా ధన్యవాదాలు
- విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు
- 2026--29 బ్లాక్ పీరియడ్‌కు కొత్త ఫీజుల ఖరారుకు కసరత్తు
- మరో రెండు నెలల్లో పూర్తిస్థాయి ఫీజుల వివరాలు వెల్లడించే అవకాశం
- కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.5 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల
- ప్రస్తుతం నెలకు రూ.200 నుంచి రూ.250 కోట్ల వరకు నిధుల చెల్లింపు

అమరావతి, నవంబర్ 17:
ఆంధ్రప్రదేశ్‌లో ఇంజినీరింగ్ విద్యను అందిస్తున్న ప్రైవేట్ కళాశాలలకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. ఇంజినీరింగ్ కనీస ఫీజును రూ.40 వేల నుంచి రూ.47 వేలకు పెంచుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజెస్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్ (అపెక్మా) హర్షం వ్యక్తం చేసింది. తాత్కాలికంగా ఫీజును పెంచుతూ నిర్ణయం తీసుకున్న ప్రభుత్వానికి, ముఖ్యంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌కు కృతజ్ఞతలు తెలిపింది. ఈ నిర్ణయం ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలల నిర్వహణకు కొంతమేర ఊరటనిస్తుందని యాజమాన్యాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

రూ.7 వేలు పెరిగిన కనీస ఫీజు

ఇప్పటివరకు ఇంజినీరింగ్ కనీస ఫీజు రూ.40 వేలుగా ఉండగా, ప్రభుత్వం దానిని రూ.47 వేలకు పెంచింది. దీంతో ఒక్కో విద్యార్థిపై కనీస ఫీజు భారం రూ.7 వేలు పెరిగినట్లయింది. ఈ పెంపు తాత్కాలికంగా అమలులోకి రానుంది. కొత్త బ్లాక్ పీరియడ్ (2026--29)కు సంబంధించి పూర్తిస్థాయి ఫీజుల నిర్మాణాన్ని ప్రభుత్వం ఇంకా ఖరారు చేయాల్సి ఉంది. రాబోయే రెండు నెలల్లో కొత్త ఫీజులపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని సమాచారం.

ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు రూ.5 వేల కోట్లు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత



ఇప్పటివరకు సుమారు రూ.5 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేసినట్లు అపెక్మా వెల్లడించింది. ప్రస్తుతం ప్రభుత్వం నెలకు రూ.200 కోట్ల నుంచి రూ.250 కోట్ల వరకు నిధులను విడుదల చేస్తోందని తెలిపింది. అయితే కళాశాలల నిర్వహణ, విద్యార్థులకు విద్యను అందించడంలో ఎదురవుతున్న ఆర్థిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని నెలకు కనీసం రూ.400 కోట్ల చొప్పున ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరింది.

ఫ్రీ బస్సులో సీటు కోసం జుట్టు పట్టుకుని కొట్టుకున్న మహిళలు : వీడియో



కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన మహాలక్ష్మి పథకం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం మహిళల పట్ల గొడవలకు దారితీస్తున్నది. సరిపడా బస్సులు లేక ఆర్టీసీ సిబ్బంది ప్రయాణికులతో దురుసుగా ప్రవర్తించడం వంటి సంఘటనలతో తరచూ వివాదాలు తలెత్తుతున్నాఇయ. బస్సుల్లో సీటు కోసం పలువురు మహిళలు గొడవలకు దిగుతున్నారు. ఈ పథకం ప్రకటించిన తర్వాత రాష్ట్రంలో తరచూ ఇలాంటి గొడవలు జరుగుతునే ఉన్నాయి. తాజాగా మరోసారి మహిళల మధ్య ఇలాంటి వాగ్వాదం చోటుచేసుకుంది. నాగర్ జిల్లా అచ్చంపేట బస్టాండ్ నుండి హైదరాబాద్ వెళ్లే ఆర్టీసీ బస్సులో సీటు కోసం వాగ్వాదం చోటు చేసుకుంది. పలువురు మహిళలు ఒకరి జుట్టు ఒకరు పట్టుకుని కొట్టుకున్నారు.

కరువుతో ప్రజలు అల్లాడుతుంటే మూసీ సుందరీకరణ అవసరమా? కేటీఆర్



రాష్ట్రంలో నీళ్లు లేక కరువుతో ప్రజలు అల్లాడుతుంటే భారత్ సమ్మిట్‌కు కోట్లు ఖర్చు పెట్టి ప్రచారం చేసుకోవడం అవసరమా? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇది ప్రకృతి తెచ్చిన కరువు కాదు పాలకులు తెచ్చిన వికృతి కరువు అని మండిపడ్డారు.
కరువులో 9 వేల కోట్లు కొడంగల్‌కు పెట్టడం అవసరమా? రాష్ట్రంలో కొడంగల్ ఒక్కటే ఉందా? అని ప్రశ్నించారు. 250 టీఎంసీల నీళ్లు కృష్ణా నదిలో ఉన్నాయి. ఎందుకు పంపులు ఆన్ చేయడం లేదన్నారు.

70 కిలోమీటర్ల దగ్గర్లో ఉన్న పాలమూరుకు నీళ్లు రావు.. ఆంధ్రాకు ఎందుకు పోతున్నాయని నిలదీశారు. బియ్యం, కూరగాయల ధరలు పెరుగుతుంటే ఇప్పుడు మూసీ సుందరీకరణ పనులు చేపట్టడంలో అర్థం లేదన్నారు. కరువు సహాయక చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. కరువు సాయం కేంద్రం ఇచ్చినాక నువ్వెందుకు? అని మండిపడ్డారు. రేవంత్ రెడ్డికి కమీషన్ల మీద యావ తప్ప, రైతుల మీద ప్రేమ లేదన్నారు.

అందరి దృష్టి గుడివాడపైనే..

మాటల నాని చేతల్లో చూపగలరా..?



: అందరి దృష్టి గుడివాడపైనే.. మాటల నాని చేతల్లో చూపగలరా..? రాష్ట్రంలో 23 పట్టణ సంస్థలకు ఎన్నికలు జరుగుతుండగా, కృష్ణా జిల్లా గుడివాడ మున్సిపాలిటీ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ ప్రాతినిధ్యం వహించిన గుడివాడ ఒకప్పుడు ఆ పార్టీకి కంచుకోటగా ఉండేది. అయితే ఆ తర్వాత మాజీ మంత్రి కొడాలి నాని అడ్డాగా మారిపోయింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో కొడాలి నానిని ఓడించిన టీడీపీ మళ్లీ పూర్వవైభవం దిశగా అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో తాజాగా జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలు రెండు పార్టీలకు ప్రతిష్టాత్మకంగా మారాయి. ముఖ్యంగా మాజీ మంత్రి కొడాలి నానికి జీవన్మరణ పోరాటంగా మారాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ూతీఙఅటఱఝశ్రీ ×ఙవశ్రీఅస్త్రవఅషవ బంవరాూతీఙఅటఱఝశ్రీ ×ఙవశ్రీఅస్త్రవఅషవ బంవం ూశ్రీంశీ =ఝఎ - యార్లగడ్డకు లోకేష్ మద్దతు.. గన్నవరంలో యూటర్న్..! గుడివాడ నుంచి వరుసగా నాలుగుసార్లు గెలిచిన కొడాలి నాని 2024 అసెంబ్లీ ఎన్నికల్లో తొలిసారిగా ఓడిపోయారు. అయితే అప్పటి నుంచి నియోజకవర్గంలో తిరిగి నిలదొక్కుకునేలా ఆయన ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నారు. గత ఎన్నికల సమయంలో తాను మళ్లీ పోటీచేయనని చెప్పినప్పటికీ కూటమి గాలిలో ఆయనకు పరాజయం తప్పలేదు. ఆ తర్వాత నానిని పలు కేసులు చుట్టుముట్టాయి. అదే సమయంలో ఆయన అనారోగ్యానికి గురికావడంతో కొంతవరకు నియోజకవర్గానికి దూరమయ్యారు. స్థానిక ఎన్నికల సమయంలో మళ్లీ యాక్టివ్ అయిన నాని గుడివాడలో తన సత్తా ఏంటో చూపుతానని ప్రకటనలు చేశారు.

అక్వాన్ తుపాను ఎఫెక్ట్..

ఎన్టీఆర్ జిల్లాలో విద్యుత్ శాఖ కంట్రోల్ రూమ్ ఏర్పాటు



విజయవాడ, నవంబర్17: అక్వాన్ తుపాను హెచ్చరికల నేపథ్యంలో ఎన్టీఆర్ జిల్లాలో ఏపీసీపీడీసీఎల్ అప్రమత్తమైంది. భారీ వర్షాలు, బలమైన గాలుల దృష్ట్యా విద్యుత్ సరఫరా వ్యవస్థపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని అధికారులను ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పి. పుల్లారెడ్డి ఆదేశించారు. ప్రజలకు నిరంతర విద్యుత్ సేవలు అందించేందుకు ఎన్టీఆర్ సర్కిల్ పరిధిలో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ల ఏర్పాటు చేసినట్లు వివరించారు. అత్యవసర కంట్రోల్ రూమ్ ఫోన్ నంబర్లు..1912, 9440817561 ఏర్పాటు చేసినట్లు తెలిపారు.
విద్యుత్ అంతరాయాలు, ప్రమాదాలపై సమాచారం అందించేందుకు ఈ నంబర్లు అందుబాటులో ఉంచినట్లు సీఎండీ పుల్లారెడ్డి చెప్పారు. అంతరాయం తలెత్తితే వెంటనే స్పందించి.. యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ సరఫరా పునరుద్ధరించాలని సిబ్బందికి సీఎండీ దిశానిర్దేశం చేశారు.
తుపాను సమయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు ఏపీసీపీడీసీఎల్ సీఎండీ విజ్ఞప్తి చేశారు. తెగిపడిన విద్యుత్ తీగలు, నేలకొరిగిన స్తంభాలను ఎట్టి పరిస్థితుల్లోనూ తాక వద్దని హెచ్చరించారు. విద్యుత్ ప్రమాదాలు సంభవించే ప్రాంతాలకు దూరంగా ఉండాలని ప్రజలకు సీఎండీ పుల్లారెడ్డి సూచించారు.

కోస్తా మీద పడగ విప్పనున్న అక్వాన్



బంగాళాఖాతంలో ఏర్పడిన అక్వాన్ తుపాను తీవ్ర తుపానుగా, ఆ తర్వాత అతి తీవ్ర తుపానుగా బలపడే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ నెల 20న నెల్లూరు--తుని మధ్య యానాం సమీపంలో తీరం దాటవచ్చని అంచనా. తీరం దాటే సమయంలో గంటకు 120--130 కి.మీ., గరిష్ఠంగా 145 కి.మీ. వేగంతో గాలులు వీచే ప్రమాదం ఉంది. 19, 20 తేదీల్లో కోస్తాంధ్ర, యానాంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయి. మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని అధికారులు హెచ్చరించారు. దీఎ: ూఞఝ్రూ । 16 దీశీఙ 2026 11:30 ూవీ ూష్ట్రుతీవ: కోస్తా మీద పడగ విప్పనున్న అక్వాన్ ఏపీకి మరోసారి తుఫాను గండం ఏర్పడింది. ఈ తుఫాన్ అరవీర భయంకర రూపం దాలుస్తూ జల ఖడ్గంతో విరుచుకు పడేందుకు వడివడిగా అడుగులు వేస్తోంది. దీంతో కోస్తా ప్రాంతం మీదనే ఈ తుఫాన్ తాకిడి బీభత్సంగా ఉండబోతోంది అని వాతావరణ శాఖ అంచనాలు ఉన్నాయి. బంగాళా ఖాతంలో ఏర్పడిన ఈ తుఫాను ఇపుడు ఉగ్ర రూపం దాలుస్తూ పడగ విప్పనుంది అని అంటున్నారు. అక్వాన్ తో అతలాకుతలం : ఇదిలా ఉంటే బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం తుపానుగా బలపడిందని దీనికి ‘అక్వాన్’గా నామకరణం చేసినట్లు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. సోమవారం రాత్రికి అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం తుఫాను గంటకు 10 కిలోమీటర్ల వేగంతో కదులుతోందని తెలిపారు. మంగళవారం సాయంత్రానికి తీవ్ర తుపానుగా ఇది మారుతుందని, గురువారం ఉదయానికి అతి తీవ్ర తుఫానుగా బలపడే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. ప్రస్తుతం చెన్నైకి 610 కిలోమీటర్లు, మచిలీపట్నానికి 660 కిలోమీటర్లు, విశాఖపట్నానికి 670 కిలోమీటర్లు, ఒడిశాలోని గోపాల్‌పూర్‌కు 790 కిలోమీటర్ల దూరంలో తుపాను కేంద్రీకృతమై ఉందని తెలుస్తోంది. పశ్చిమ వాయవ్య దిశగా కదులుతున్న అక్వాన్ తుపాను శుక్రవారం మధ్యాహ్నానికి నెల్లూరు తుని మధ్య తీరం దాటే అవకాశం ఉందని చెబుతున్నారు. ఇక తీరం దాటే సమయంలో గంటకు 120 నుంచి 130 కిలోమీటర్ల వేగంతో, గరిష్ఠంగా 145 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీచే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

భీమవరం కూటమిలో బీజేపీ రగడ..



: భీమవరం కూటమిలో బీజేపీ రగడ.. తగ్గేదేలే అంటున్న కేంద్ర మంత్రి రెండో విడత మున్సిపల్ ఎన్నికల్లో అనూహ్య పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ముఖ్యంగా కూటమి రాజకీయాల్లో సీట్ల సర్దుబాటుపై గందరగోళం నెలకొంది. మూడు పార్టీలు కలిసి పోటీ చేయాల్సిన చోట, టీడీపీ, జనసేనకు అవసరం లేని సీట్లను తమకు కేటాయిస్తారని బీజేపీ అసంతృప్తి చెందు తోంది. ఈ విషయాన్ని ఆ పార్టీకి చెందిన కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ స్వయంగా వెల్లడించడం హాట్ టాపిక్ అవుతోంది. కేంద్ర మంత్రి సొంత పట్టణమైన భీమవరంలో బీజేపీకి 5 కౌన్సిల్ స్థానాలు కేటాయించారు. కేంద్ర మంత్రి సమక్షంలోనే ఐదు స్థానాలు తీసుకోడానికి అంగీకారం కుదిరిందని చెబుతున్నారు. అయితే ఏయే స్థానాలు కేటాయిస్తున్న విషయమై కేంద్ర మంత్రికి చెప్పకపోవడం వివాదానికి దారి తీసిందని అంటున్నారు. తమను కూటమిలో అవమానిస్తున్నారనే అభిప్రాయంతో భీమవరం మున్సిపాలిటీలో అన్ని స్థానాలకు ఒంటరిగా పోటీ చేస్తామని కేంద్ర మంత్రి ప్రకటించారు. ూతీఙఅటఱఝశ్రీ ×ఙవశ్రీఅస్త్రవఅషవ బంవరాూతీఙఅటఱఝశ్రీ ×ఙవశ్రీఅస్త్రవఅషవ బంవం ూశ్రీంశీ =ఝఎ - చిన్నమ్మ సమర్థన.. అంతా బాగున్నట్టేనా.. ! భీమవరం మున్సిపాలిటీలో పొత్తులతో సంబంధం లేకుండా బీజేపీ పోటీ చేస్తుందని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ చేసిన ప్రకటనతో కలకలం రేగింది. మున్సిపాలిటీలో మొత్తం 52 వార్డులు ఉండగా, 24 చోట్ల టీడీపీ, 23 చోట్ల జనసేన, 5 చోట్ల బీజేపీ పోటీ చేయాలని నిర్ణయం తీసుకున్నారు. నాలుగు రోజుల క్రితం టీడీపీ మహిళానేత తోట సీతామహాలక్ష్మి నివాసంలో జరిగిన సమావేశంలో బీజేపీ నుంచి కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ, టీడీపీ నుంచి జిల్లా అధ్యక్షురాలు మంతెన రామరాజు, జనసేన నుంచి ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, జిల్లా పార్టీ అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు సమక్షంలో జరిగిన చర్చల్లో ఏకాభిప్రాయం కుదిరింది. చైర్మనుగా జనసేన, వైస్ చైర్మన్ పదవులను టీడీపీకి ఇవ్వాలని నిర్ణయించారు. ఇంతవరకు బాగానే ఉన్నా ఏ పార్టీ ఎక్కడ నుంచి పోటీ చేయాలన్న విషయమై విభేదాలు పొడసూపాయని అంటున్నారు. ఈ విషయంలో టీడీపీ, జనసేన ఒక్కటై తమను కనీసం సంప్రదించలేదని కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ నొచ్చుకున్నారు. ూశ్రీంశీ =ఝఎ - జగన్ బాస్...ఓడించింది బోస్ ! ూఎజవతీఅంవఎవత్ బీజేపీకి కేటాయించిన ఐదు సీట్లను కేంద్ర మంత్రి నివాసం చుట్టూ ఇవ్వడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. మరో కౌన్సిల్ స్థానం టీడీపీ, జనసేన వద్దనుకుని కేటాయించాయని మండిపడుతున్నారు. టీడీపీ, జనసేన నేతల వైఖరి కారణంగా తమ పార్టీకి చెందిన నేతలు పోటీకి అవకాశం లభించలేదని కేంద్రమంత్రి అసహనం వ్యక్తం చేస్తున్నారు. భీమవరం మున్సిపాలిటీలో గడిచిన 40 ఏళ్లుగా బీజేపీ ప్రాతినిధ్యం వహిస్తుందని, ఇప్పుడు పొత్తుల వల్ల కొత్తగా తమకు వచ్చే లాభమేమీ లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తమను అవమానించారని, మున్సిపాలిటీలో సొంతంగా పోటీ చేసి బీజేపీ సత్తా ఏంటో చూపుతామని సవాల్ చేశారు. దీంతో కూటమి నేతలు కంగారు పడుతున్నారు.

విజయనగరం జడ్పీ ప్రస్తుతానికి రెండేళ్లేనా

టీడీపీ హాట్ టాపిక్: విజయనగరం జడ్పీ ప్రస్తుతానికి రెండేళ్లేనా..? ఉత్తరాంధ్ర జిల్లాల్లోని కీలకమైన జడ్పీ స్థానం విజయనగరం. ఇక్కడ టీడీపీకి బలమైన నాయకులు, మంత్రులు ఉన్నారు. ఇదేసమయంలో వైసీపీకి కూడా బొత్స సత్యనారాయణ వంటి కీలక నాయకుడు ఉండడంతో ఈ జిల్లాపై పట్టు ఇరు పక్షాల మధ్య ఊగిసలాడుతోంది. దీంతో బొత్స వ్యక్తిగతంగానే కాకుండా.. పార్టీ పరంగా కూడా తమ ప్రాధాన్యం తగ్గించుకునేందుకు అంగీకరించడం లేదు. పైగా తన కుమార్తె అనూష ఓటమి నుంచి ఆయన ఇంకా బయట పడలేదు. ఇలాంటి సమయంలో విజయనగరం జడ్పీ విషయంలో ఆయన పట్టుదలతో ఉన్నారు. ూతీఙఅటఱఝశ్రీ ×ఙవశ్రీఅస్త్రవఅషవ బంవరాూతీఙఅటఱఝశ్రీ ×ఙవశ్రీఅస్త్రవఅషవ బంవం ూశ్రీంశీ =ఝఎ - జనసేన అడ్డుపడింది.. లేకపోతేనా.. : బొత్స కామెంట్స్ వాస్తవానికి విజయనగరంలో వైసీపీ ఓడిపోయింది. అయినప్పటికీ.. తన మేనల్లుడు.. మజ్జి శ్రీను తనకు వెన్నుపోటు పొడిచి టీడీపీలోకి వెళ్లిపోయారని బొత్స సత్యనారాయణ భావిస్తున్నారు. ఇప్పుడు ఆయన కుమార్తె సిరి సహస్రకు విజయనగరం జడ్పీ దక్కితే.. అది మరింతగా తనకు ఇబ్బంది అవుతుందని ఆయన అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలో సిరి సహస్రను సాధ్యమైనంత వరకు దూరం పెట్టాలన్నది ఆయన ఉద్దేశం. ఇక, ప్రమాణ స్వీకారానికి కూడా సమయం చేరువ అయిన నేపథ్యంలో టీడీపీలో ఈ విషయం చర్చకువచ్చింది. ూశ్రీంశీ =ఝఎ - మైండ్ సెట్ మారాలి...జగన్ కి చెప్పానంటున్న బొత్స ! ూఎజవతీఅంవఎవత్ సిరిసహ్రసకు కులం ప్రాతిపదికన ఎదురైన ఇబ్బందులు ఇప్పట్లో తొలగిపోయే అవకాశం లేదని భావిస్తున్న టీడీపీ నాయకత్వం.. ఈ స్థానంలో మరో నేతకు అవకాశం ఇచ్చేలా పావులు కదుపుతోంది. ఈ క్రమంలోనే పూసపాటిరేగ జడ్పీటీసీ, మార్క్‌ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజు కుమార్తె చంద్రకళ పేరును అధిష్టానం పరిశీలిస్తోంది.

అభయ హస్తం పేరుతో కాంగ్రెస్ మోసానికి మూడేళ్లు

● నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి

● బీఆర్ఎస్వీ కేయూ అధ్యక్షుడు బైరపాక ప్రశాంత్ డిమాండ్







కె యు క్యాంపస్ నవంబర్ 17

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన అభయ హస్తం హామీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్వీ కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షుడు బైరపాక ప్రశాంత్ విమర్శించారు. అభయ హస్తం హామీలకు మూడేళ్లు పూర్తవుతున్నా ప్రజలకు ఇచ్చిన అనేక హామీలు ఇప్పటికీ అమలుకు నోచుకోలేదని ఆరోపించారు. ఈ మేరకు కాకతీయ యూనివర్సిటీలో బీఆర్ఎస్వీ నాయకులు అభయ హస్తం పత్రాలను చెత్తకుండీలో వేసి వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బైరపాక ప్రశాంత్ మాట్లాడుతూ.. అధికారంలోకి రావడానికి ముందు నిరుద్యోగ యువతకు ఎన్నో ఆశలు కల్పించిన కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన తర్వాత వారి సమస్యలను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీని వెంటనే చేపట్టాలని, పెండింగ్లో ఉన్న ఉద్యోగ నోటిఫికేషన్లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

నిరుద్యోగ యువతకు నెలకు రూ.4 వేల భృతి ఇస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. ప్రతి విద్యార్థికి రూ.5 లక్షల విద్యార్థి భరోసా కార్డు, విద్యార్థినులకు స్కూటీ పంపిణీ హామీలను ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని కోరారు. విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడంతో పాటు విద్యార్థులకు గ్రంథాలయాలు, స్టడీ సెంటర్ల సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, రైతు భరోసా, రైతు రుణమాఫీ వంటి హామీల అమలులోనూ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. అభయ హస్తం పేరుతో ప్రకటించిన 420 హామీల అమలు స్థితిపై ప్రభుత్వం వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువత, విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడకుండా ఇచ్చిన హామీలన్నింటినీ ఆచరణలో పెట్టాలని, లేదంటే ప్రజలే కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ కేయూ ఇన్చార్జి జెట్టి రాజేందర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం రాజ్ కిషోర్, బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు గొల్లపల్లి వీరస్వామి, అర్షం మధుకర్, రాసురి రాజేష్, అన్వర్, ఇస్మాయిల్, భార్గవ్, శ్వేత, హరిణి, దేవి తదితరులు పాల్గొన్నారు.

మహిళలను కోటీశ్వరులుగాతీర్చి దిద్దడమే ప్రభుత్వ లక్ష్యం

అర్హులకు అందించే చేయూత పెన్షన్లు.
జిల్లాలో6,536 పెన్షన్ల కేటాయింపు.
4,5 లక్షల కొత్త పెన్షన్లు మంజూరు.
బడుగుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం.
కొత్త పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో
వరంగల్ ఎంపీ కడియంకావ్యలి
ఎమ్మెల్యే గండ్ర



భూపాలపల్లి

అర్హులైన ప్రతి ఒక్కరికీ చేయూత పెన్షన్లు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా కడియం కావ్య అన్నారు.మంగళవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్లో నిర్వహించిన నూతన చేయూత పెన్షన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఎంపీ డా కడియం కావ్య పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు పత్రాలను అందజేశారు.

ఈ సందర్భంగా ఎంపీ డా కడియం కావ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం, సాధికారతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, సన్నబియ్యం, గృహజ్యోతి, మహాలక్ష్మి వంటి పథకాల ద్వారా మహిళలకు ఆర్థిక, సామాజిక భద్రత కల్పిస్తున్నామని పేర్కొన్నారు. మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం అనేక కర్యక్రమాలను అమలు చేస్తోందన్నారు.

గతంలో సుమారు 40 లక్షల మందికి పెన్షన్లు అందించగా, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మరో 4.5 లక్షల కొత్త పెన్షన్లు మంజూరు చేసిందని తెలిపారు. వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, గీత కార్మికులు, చేనేత కార్మికులకు పార్టీలకు, కులమతాలకు అతీతంగా అర్హత ఆధారంగా పెన్షన్లు అందిస్తున్నామని స్పష్టం చేశారు. సంక్షేమ పథకాల అమలుకు ప్రభుత్వం భారీగా నిధులు కేటాయిస్తూ అభివృద్ధి, సంక్షేమాన్ని సమాంతరంగా ముందుకు తీసుకెళ్తోందన్నారు.

రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, ఉచిత విద్యుత్, సన్నబియ్యం పంపిణీ, రైతు భరోసా వంటి పథకాల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరుతోందని చెప్పారు. మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఆర్టీసీ బస్సుల యాజమాన్యం సహా వివిధ వ్యాపార అవకాశాలను కల్పిస్తున్నామని తెలిపారు.భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు నిరంతరం కృషి చేస్తున్నారని ఎంపీ ప్రశంసించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఎంఆర్ఐ, సిటీ స్కాన్ వంటి ఆధునిక వైద్య సదుపాయాల కల్పనతో పాటు రైల్వే లైన్, బైపాస్ రోడ్డు, ఇతర అభివృద్ధి పనుల కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. భూపాలపల్లి అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కొత్త పెన్షన్ల మంజూరు ప్రక్రియను చేపట్టిందని తెలిపారు. గతంలో పెన్షన్లు మంజూరు కాక ఇబ్బందులు ఎదుర్కొన్న వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, గీత, చేనేత కార్మికులకు చేయూత అందిస్తున్నదని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి చేయూత పింఛన్లు. మంజూరు చేయడమే ప్రభుత్వ ఉద్దేశమన్నారు.

పెన్షన్ల మంజూరు విషయంలో ఎవరైనా అధికారులు, ప్రజాప్రతినిధులు లేదా మధ్యవర్తులు లంచం అడిగితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇంకా పెన్షన్లు మంజూరు కాని అర్హులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, స్థానిక సర్పంచులు, కౌన్సిలర్లు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లేదా సంబంధిత అధికారుల దృష్టికి తమ సమస్యలను తీసుకురావాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు వడ్డీ లేని రుణాలతో పాటు గోదాములు, పెట్రోల్ బంకులు, సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, ఆర్టీసీ బస్సుల నిర్వహణ వంటి రంగాల్లో యాజమాన్య అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. భూపాలపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి ఇప్పటికే రూ.73 కోట్ల నిధులు తీసుకువచ్చామని, మరిన్ని నిధుల కోసం ముఖ్యమంత్రిని కోరినట్లు వెల్లడించారు. విద్య, వైద్యం, రహదారులు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న చేయూత పథకంలో భాగంగా భూపాలపల్లి మున్సిపాలిటీ, మండల పరిధిలో మొత్తం 1,277 కుటుంబాలకు కొత్తగా పెన్షన్లు మంజూరయ్యాయని తెలిపారు.వీరిలో 771 మంది వితంతువులు, 279 మంది దివ్యాంగులు, 132 మంది ఒంటరి మహిళలు, 95 మంది గీత కార్మికులు ఉన్నారని వివరించారు. వీరిలో భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో 652 మందికి, భూపాలపల్లి మండల పరిధిలో 625 మందికి పెన్షన్లు మంజూరయ్యాయని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా మొత్తం 6,536 నూతన పెన్షన్లు మంజూరయ్యాయని వెల్లడించారు. సాధారణ లబ్ధిదారులకు నెలకు రూ.2,016, దివ్యాంగులకు రూ.4,016 చొప్పున పెన్షన్ అందుతుందని, భూపాలపల్లి మున్సిపాలిటీ, కలెక్టర్ స్థాయిలో పరిశీలించి అర్హులకు పెన్షన్లు మంజూరు చేసినట్లు వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా పథకం అందేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు.

నిరుపేదలకు ఆర్థిక భద్రత

● చేయూత పింఛన్లతో భరోసా.


● అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు.

● ప్రతి మహిళ స్వయం సహాయక సంఘంలో చేరి ఆర్థికంగా ఎదగాలి.

● మహిళల ఆర్థిక స్వావలంబనకు వడ్డీ లేని రుణాలతో ప్రోత్సాహం

గోవిందరావుపేట, మండలంలోని 18 గ్రామ పంచాయతీల్లో 487 మందికి నూతన చేయూత పెన్షన్లను పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క పంపిణీ,నిరుపేదలకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు మహిళలు ఆర్థికంగా ఎదిగి స్వయం సమృద్ధి సాధించేలా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.మంగళవారం గోవిందరావుపేట మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం ఫంక్షన్ హాల్లో నిర్వహించిన నూతన చేయూత పింఛన్ల మంజూరు ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమానికి మంత్రి దనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు మంజూరు ఉత్తర్వులను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఇంట్లో మహిళలు సంతోషంగా ఉంటే కుటుంబమంతా సంతోషంగా ఉంటుందని, మహిళలు ప్రతి అవసరానికి ఇతరులపై ఆధారపడకుండా ఆర్థికంగా నిలదొక్కుకునేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. ముఖ్యంగా వితంతువులు, ఒంటరి మహిళలకు పె0న్షన్ల మంజూరులో అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు తెలిపారు. దివ్యాంగులు, గీత కార్మికులు, నేత కార్మికులతో పాటు వివిధ వర్గాలకు చెందిన అర్హులకు పింఛన్లు అందిస్తున్నామని పేర్కొన్నారు. తలసేమియా బాధితులకు సైతం నూతనంగా పింఛన్లు అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. రక్త మార్పిడి కోసం తలసేమియా బాధితులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్వయంగా తెలుసుకున్నానని, వారికి ఆర్థికంగా అండగా నిలవాల్సిన అవసరాన్ని గుర్తించి పింఛన్ల సదుపాయం కల్పించినట్లు తెలిపారు,దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

ప్రతి మహిళ స్వయం సహాయక సంఘంలో చేరి ఆర్థికంగా ఎదగాలని మంత్రి సూచించారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు స్వయం సహాయక సంఘాల ద్వారా వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని



తెలిపారు. బ్యాంకుల నుంచి రుణాలు పొందడంలో పేద మహిళలు ఎదుర్కొనే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని మహిళా సంఘాలకు రుణ సదుపాయాలను విస్తరిస్తున్నట్లు తెలియజేశారు . మహిళా సంఘాల సభ్యులు తీసుకునే రుణాలపై వడ్డీ భారాన్ని ప్రభుత్వం భరిస్తోందని, సంఘాల్లో సభ్యత్వం లేని మహిళలు కూడా చేరి ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన మహిళలకు ఇంటి నిర్మాణం ప్రారంభించేందుకు అవసరమైన పెట్టుబడిని సమకూర్చేలా మహిళా సంఘాల ద్వారా రూ.50 వేల నుంచి రూ.లక్ష వరకు రుణ సదుపాయం కల్పిస్తున్నట్లు మంత్రి తెలిపారు.

వ్యవసాయ, గృహ అవసరాలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడమే ప్రభుత్వ లక్ష్యం - మంత్రి సీతక్క.

గోవిందరావుపేట, నవంబర్17 మండల పరిధి చల్వాయి గ్రామంలో మంగళవారం3.19 లక్షల వ్యయంతో 34/11కేవీ విద్యుత్ ఉప కేంద్రాన్ని పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి సీతక్క ప్రారంభోత్సవం చేశారు, ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మూడు గ్రామాల్లో 1,550 మంది విద్యుత్ వినియోగదారులకు ప్రయోజనం కలుగుతుందని తెలిపారు, అంతేకాకుండా వ్యవసాయ, గృహ అవసరాలకు అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సీతక్క అన్నారు,ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ, గతంలో చల్వాయి పరిసర గ్రామాలకు గోవిందరావుపేట విద్యుత్ ఉపకేంద్రం నుంచి విద్యుత్ సరఫరా జరిగేదని, పెరుగుతున్న విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని చల్వాయిలో నూతన విద్యుత్ ఉపకేంద్రం నిర్మాణానికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు, ఉపకేంద్రం ద్వారా చల్వాయి, మాచాపూర్, బుస్సాపూర్ గ్రామాల ప్రజలకు మెరుగైన విద్యుత్ సరఫరా అందుబాటులోకి వస్తుందన్నారు.రైతులు, గృహ వినియోగదారుల విద్యుత్ అవసరాలు రోజురోజుకూ పెరుగుతున్నాయని, వోల్టేజీ సమస్యలు తలెత్తకుండా విద్యుత్ సరఫరా వ్యవస్థను బలోపేతం చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. గతంలో మండలానికి ఒక విద్యుత్ ఉపకేంద్రం ఏర్పాటు చేయడమే కష్టంగా ఉండేదని, ప్రస్తుతం ప్రజల అవసరాలకు అనుగుణంగా రెండు, మూడు గ్రామాలకు ఒక విద్యుత్ ఉపకేంద్రం ఏర్పాటు చేసే దిశగా చర్యలు చేపడుతున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సహకారంతో ములుగు ప్రాంతంలోని పలు మండలాల్లో ఇప్పటివరకు 14 విద్యుత్ ఉపకేంద్రాలను మంజూరు చేయించుకున్నట్లు మంత్రి తెలియజేశారు . మరికొన్ని ఉపకేంద్రాల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, అదనంగా సుమారు 20 ఉపకేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించినట్లు చెప్పారు, ప్రజలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ అందించేందుకు విద్యుత్ వ్యవస్థను మరింత పటిష్టం చేస్తున్నామన్నారు.నూతన విద్యుత్ ఉపకేంద్ర నిర్మాణ పనులు వేగవంతంగా, నాణ్యతతో జరిగేలా చల్వాయి, మాచాపూర్, బుస్సాపూర్ గ్రామాల సర్పంచులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని మంత్రి సూచించారు. రైతులు, స్థానిక ప్రజాప్రతినిధులు నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా సహకరించాలన్నారు. ఉపకేంద్రం కోసం కృషి చేసినట్లుగానే దాని నిర్మాణం పూర్తయ్యే వరకు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.

రామప్ప నుండి లక్నవరం జలవనరుల అనుసంధానంతో భవిష్యత్తులో సాగు విస్తీర్ణం పెరిగే అవకాశముందని, అందుకు అనుగుణంగా వ్యవసాయ విద్యుత్ అవసరాలు కూడా పెరుగుతాయని మంత్రి వివరించారు. సాగునీటి విద్యుత్ మోటార్ల కోసం వినియోగం పెరిగే అవకాశాలను దృష్టిలో ఉంచుకొని విద్యుత్ సౌకర్యాలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ప్రధాన రహదారి వెంట ఉన్న ఈ ప్రాంతంలో భవిష్యత్తులో వ్యాపార, వాణిజ్య కార్యకలాపాలు విస్తరించినా విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపడుతున్నామన్నారు.గ్రామాల్లో ఇళ్లపై నుంచి వెళుతున్న విద్యుత్ లైన్లు, కిందికి వేలాడుతున్న తీగలు, ఇతర విద్యుత్ సమస్యలను గుర్తించి పరిష్కరించాలని మంత్రి విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ఇప్పటికే మంజూరైన పనులను వేగవంతం చేయడంతో పాటు అవసరమైన ప్రాంతాల్లో సర్వే నిర్వహించి అదనపు ప్రతిపాదనలు సమర్పించాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు.



ఎలగొండ రాజయ్యకు సేవారత్న నేషనల్ అవార్డు

ఢిల్లీలో బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ప్రదానం





వరంగల్, నవంబర్ 17: వరంగల్ జిల్లా గొర్రెకుంట గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, ప్రముఖ విద్యావేత్త, సంఘసేవకుడు ఎలగొండ రాజయ్య సేవారత్న నేషనల్ అవార్డు--2026 అందుకున్నారు. నవంబర్ 15న న్యూఢిల్లీలోని కరోల్‌బాగ్ గఢ్వాల్ భవన్‌లో నిర్వహించిన అఖిల భారత బహుజన రచయితల 20వ జాతీయ సదస్సులో ఆయనకు ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు. బహుజన సాహిత్య అకాడమీ (బీఎస్ఏ) జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ యు. సుబ్రమనియన్ చేతుల మీదుగా రాజయ్య అవార్డు స్వీకరించారు. ఈ సందర్భంగా నల్లా రాధాకృష్ణ మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల సాహిత్యాన్ని ప్రోత్సహించేందుకు బహుజన సాహిత్య అకాడమీ కృషి చేస్తోందన్నారు. ప్రజా ఉద్యమకారులు, సంఘసేవకులు, రచయితలు, కవులు, స్వచ్ఛంద సంస్థల సేవలను గుర్తిస్తూ ఏటా అవార్డులు అందజేస్తున్నట్లు తెలిపారు. దేశంలోని 28 రాష్ట్రాల నుంచి సుమారు 500 మంది ప్రతినిధులు సదస్సుకు హాజరైనట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో అకాడమీ ఢిల్లీ రాష్ట్ర అధ్యక్షుడు మాన్వీర్ సింగ్ పర్చా, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.ఎం. గౌతమ్, కమిటీ సభ్యుడు బుచ్చిగారి భాస్కర్, ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కేదాసి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

మామునూరు పోలీస్‌స్టేషన్‌లో సీపీ ఆకస్మిక తనిఖీ

పెండింగ్ కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలి డ్రగ్స్ నియంత్రణపై ప్రత్యేక నిఘాకు ఆదేశం



వరంగల్, నవంబర్ 17 ప్రజల ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, మెరుగైన పోలీస్ సేవలు అందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం మామునూరు పోలీస్‌స్టేషన్‌ను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా స్టేషన్‌లోని వివిధ రికార్డులు, పెండింగ్ కేసుల వివరాలు, దర్యాప్తు పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించారు. స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, సిబ్బంది విధుల నిర్వహణను సమీక్షించి పలు సూచనలు చేశారు.

పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేయడంతో పాటు నాణ్యమైన దర్యాప్తుతో కేసులను పరిష్కరించాలని సీపీ సూచించారు. సిబ్బంది విధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ క్రమశిక్షణ, బాధ్యతతో పనిచేయాలని ఆదేశించారు.

డ్రగ్స్ అక్రమ రవాణా, వినియోగాన్ని అరికట్టేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. అనుమానితుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచుతూ, డ్రగ్స్ నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పేర్కొన్నారు.

ఈ తనిఖీలో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, పర్వతగిరి సీఐ ఆర్.సంతోష్ కుమార్, మామునూరు ఇన్‌స్పెక్టర్ ఈ.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎమ్మార్వోగా వచ్చిన విజయలక్ష్మి కీ సన్మానం

సర్పంచ్ పార్కుల రాంరెడ్డి ఆధ్వర్యంలో ఘన సన్మానం

సంగారెడ్డి నవంబర్ 17 :-చౌటకూర్ మండల తహసీల్దార్ గా సూపరింటెండెంట్ (తహసీల్దార్ కేడర్) ఏ. విజయలక్ష్మిని నియమిస్తూ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఉత్తర్వులు జారీ కాగా, ఆమె తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించారు.ఆమె 36 - అందోల్ అసెంబ్లీ నియోజకవర్గానికి అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఏఈఆర్ఓ) గా కూడా బాధ్యతలు నిర్వహించనున్నారు.ఇప్పటివరకు కలెక్టరేట్ లో విధులు నిర్వహిస్తున్న విజయలక్ష్మిని రిలీవ్ చేయడంతో ఆమె చౌటకూర్ తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టారు.గతంలో ఇక్కడ తహసీల్దార్ గా విధులు నిర్వహించిన సాయిలు పదవీ విరమణ పొందడంతో, ఇంతకాలం ఇంచార్జ్ గా నాయబ్ తహసీల్దార్ అనుదీప్ పూరి అదనపు బాధ్యతలు నిర్వహించారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం, నూతన ఎమ్మార్వో విజయలక్ష్మి గారిని చౌటకూర్ గ్రామ సర్పంచ్ పార్కుల రాంరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది.

తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ఈ సన్మాన కార్యక్రమంలో సర్పంచ్ పార్కుల రాంరెడ్డి, నూతన ఎమ్మార్వో గారికి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ పార్కుల రాంరెడ్డి మాట్లాడుతూ, నూతన ఎమ్మార్వో గారి నాయకత్వంలో చౌటకూర్ మండలంలో రెవెన్యూ సమస్యలు త్వరితగతిన పరిష్కారం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలకు అందుబాటులో ఉండి, పారదర్శకంగా సేవలు అందించాలని కోరారు. గ్రామ పంచాయతీ తరపున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.నూతన ఎమ్మార్వో విజయలక్ష్మి మాట్లాడుతూ, సన్మానించిన సర్పంచ్ గారికి, పాలకవర్గానికి కృతజ్ఞతలు



తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని, మండల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ రామా గౌడ్, ఉప సర్పంచ్ కృష్ణ, వార్డు మెంబర్లు గోరేమియా, జైపాల్ రెడ్డి, కొజ్జ లక్ష్మయ్య, బేకరీ ఏలియా, గంగారం, బాలు, అభిలాష్, మల్లేశం, డపఅశోక్, చక్రపాణితదితరులు పాల్గొన్నారు.

పీవీ విజ్ఞాన కేంద్రం పనులు వేగవంతం చేయాలి

వచ్చే నెలలో ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి

వంగర, నవంబర్ 17 : మాజీ ప్రధాని పీవీ నరసింహారావు పేరిట వంగరలో నిర్మిస్తున్న పీవీ విజ్ఞాన కేంద్రంలో మిగిలిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అధికారులను ఆదేశించారు. మంగళవారం భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలోని విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు.విజ్ఞాన కేంద్రంలోని ఫోటో గ్యాలరీ, మ్యూజియం, కాన్ఫరెన్స్ హాలుతో పాటు ప్రాంగణంలో నాటిన మొక్కలు, పరిసరాలను కలెక్టర్ పరిశీలించారు. ఆయా పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. విజ్ఞాన కేంద్రం అభివృద్ధి పనులు దాదాపుగా పూర్తయ్యాయని, ఆర్ట్ గ్యాలరీ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఆర్కిటెక్ట్ పర్యవేక్షణలో చేపడుతున్న ఈ పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఆర్ట్ గ్యాలరీలో



పీవీ నరసింహారావు విగ్రహం ఏర్పాటు, సీసీ కెమెరాలు, విద్యుత్ దీపాల అమరిక తదితర పనులను త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రాంగణంలో నాటిన మొక్కల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. మిగిలిన పనులను పూర్తి చేసి వచ్చే నెలలో విజ్ఞాన కేంద్రం ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయనున్నట్లు పేర్కొన్నారు.ఈ పరిశీలనలో స్థానిక సర్పంచ్ సృజన, కుడా సీపీఓ అజిత్ రెడ్డి, ఈఈ భీమ్‌రావు, తహసీల్దార్ రాజేష్, డీఈలు, ఏఈలు,





ఇతర అధికారులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఉచిత సహాయక ఉపకరణాలు

దివ్యాంగులు, వృద్ధుల కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్

హనుమకొండ, నవంబర్ 17 హుస్నాబాద్ నియోజకవర్గంలోని అర్హులైన దివ్యాంగులు, వయోవృద్ధులందరికీ ఉచిత సహాయక ఉపకరణాలు అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మంగళవారం ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ఎస్ఎంఆర్ గార్డెన్స్‌లో అలింకో సంస్థ సహకారంతో ఏర్పాటు చేసిన నిర్ధారణ వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి దివ్యాంగులు, వృద్ధులతో ఆప్యాయంగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు. శిబిరంలోని వైద్య పరీక్షల విభాగాలను పరిశీలించారు. ప్రతి ఒక్కరినీ క్షుణ్ణంగా పరీక్షించి, వారికి అవసరమైన సహాయక ఉపకరణాలను గుర్తించాలని నిర్వాహకులకు సూచించారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం, అలింకో సంస్థ సంయుక్తంగా హుస్నాబాద్ నియోజకవర్గవ్యాప్తంగా ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. నవంబర్ 18న భీమదేవరపల్లి, 20న కోహెడ, 21న చిగురుమా మిడి మండలాల్లో శిబిరాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. హుస్నాబాద్ మండలం, పట్టణంతో పాటు అక్కన్నపేటలోనూ శిబిరాలు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు.
వైద్య పరీక్షల ద్వారా అర్హులను గుర్తించి, వారి అవసరాలకు అనుగుణంగా కృత్రిమ కాళ్లు, చేతులు, వినికిడి యంత్రాలు, చంక కర్రలు, చేతి కర్రలు, వీల్‌చైర్లు, మూడు చక్రాల వాహనాలు తదితర ఉపకరణాలను ఉచితంగా అందజేస్తామని చెప్పారు. అర్హులను గ్రామాల నుంచి శిబిరాలకు తీసుకువచ్చి, పరీక్షల అనంతరం తిరిగి స్వగ్రామాలకు





చేర్చేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.
అర్హులైన వారికి ఇప్పటికే ఏడు రకాల పింఛన్లు మంజూరు చేశామని మంత్రి తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు ప్రతి అర్హుడికీ చేరాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. దివ్యాంగులు, వయోవృద్ధులు ఆత్మగౌరవంతో, స్వతంత్రంగా జీవించేందుకు అవసరమైన సహకారం అందిస్తామని పేర్కొన్నారు.

జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి మాట్లాడుతూ.. శిబిరంలో నిర్వహించిన వైద్య పరీక్షల ఆధారంగా లబ్ధిదారులకు అవసరమైన ఉపకరణాలను గుర్తిస్తున్నట్లు తెలిపారు. ఆయా పరికరాలు ఒకటి నుంచి రెండు నెలల్లో అందుబాటులోకి వస్తాయని, అనంతరం గ్రామాల్లో లబ్ధిదారులకు పంపిణీ చేస్తామని వివరించారు.
అంగన్‌వాడీ టీచర్ల సహకారంతో అర్హులను సమీకరించి శిబిరానికి తీసుకువచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. వివిధ కారణాలతో హాజరుకాలేకపోయిన వారికి హుస్నాబాద్‌లో నిర్వహించే ప్రత్యేక శిబిరాల్లో పరీక్షలు చేయించుకునే అవకాశం కల్పిస్తామని పేర్కొన్నారు. అర్హులైన దివ్యాంగులు, వృద్ధులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

కార్యక్రమంలో ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ శేషాద్రి, డీఆర్‌డీఓ పీడీ శ్రీను, జిల్లా సంక్షేమ అధికారి విశ్వజ, అలింకో సంస్థ ప్రతినిధులు, జిల్లా అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఇంటర్ బోర్డు రద్దు చేస్తామంటే ఊరుకోం..

రేవంత్ లెక్కలు తప్పంటూ కవిత విమర్శలు



ప్రభుత్వ ఏకపక్ష నిర్ణయాలను అంగీకరించబోమని స్పష్టీకరణ
విద్యావ్యవస్థలో మార్పులకు ముందు అన్ని వర్గాలతో సంప్రదింపులు జరపాలని డిమాండ్
మేధావులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యావేత్తల అభిప్రాయాలు తీసుకోవాలని సూచన
డ్రాప్ అవుట్లపై సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్న లెక్కల్లో తప్పులున్నాయని విమర్శ
పరిపాలనా సంస్కరణలను విద్యా సంస్కరణలుగా భావించొద్దని హితవు

హైదరాబాద్, నవంబర్ 17: రాష్ట్రంలో ఇంటర్ బోర్డు రద్దు ప్రతిపాదనపై తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత స్పందించారు. ఒంటెత్తు పోకడలతో ఇంటర్ బోర్డును రద్దు చేస్తామంటే ఒప్పుకోమని ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈరోజు (మంగళవారం) మీడియాతో మాట్లాడుతూ.. ఈ విషయంపై మేధావులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లితండ్రులు, విద్యావేత్తలతో చర్చలు జరపాలని తెలిపారు. డ్రాప్ అవుట్స్ పేరుతో ఇంటర్ బోర్డును రద్దు చేస్తామంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెబుతున్న లెక్కలు తప్పని చెప్పుకొచ్చారు. అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్‌ను ఎడ్యుకేషనల్ రిఫార్మ్స్‌గా భావించొద్దని హితవుపలికారు. ఇంటర్ బోర్డును రద్దు చేయాలన్న నిర్ణయాన్ని తాము పూర్తిగా వ్యతిరేకించటం లేదని.. కానీ ఈ మార్పు జరగాలంటే 3 నుంచి 10 ఏళ్ల సమయం ప్రాసెస్ జరగాలని తెలిపారు.రాష్ట్రంలో ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న విద్యావిధానంలో మార్పు చేస్తున్నప్పుడు కచ్చితంగా స్టేక్ హోల్డర్స్‌తో మాట్లాడాలని కవిత అన్నారు. కానీ ఈ ప్రభుత్వం అడిగితే ఎదురుదాడి చేసే పరిస్థితిలో ఉందంటూ వ్యాఖ్యానించారు. పది తరగతి తర్వాత ఇంటర్‌కు వెళ్తున్న వారిలో 10లో ఆరుగురు మాత్రమే ఉంటున్నారని చెబుతున్నారని.. కానీ అది గవర్నమెంట్ స్కూల్లో చదివిన విద్యార్థుల లెక్కలు అయి ఉండొచ్చని అభిప్రాయపడ్డారు. పూర్తిగా ఓవరాల్‌గా చూస్తే మాత్రం డ్రాప్ అవుట్స్ లెక్క 16 శాతంగానే ఉందని చెప్పుకొచ్చారు.

గవర్నమెంట్‌లో పదో తరగతి చదివిన విద్యార్థులు కూడా ఆ తర్వాత ప్రైవేట్‌లోనో, ఇతర కోర్సుల్లోనో చేరుతున్నారని కవిత అన్నారు. నిజానికి అలా జరిగితే కూడా గవర్నమెంట్ స్కూళ్లలో చదివే విద్యార్థుల డ్రాప్ అవుట్లు ఎక్కువగా ఉంటే అది ప్రభుత్వం తప్పే అని తెలిపారు. డ్రాప్ అవుట్లకు సంబంధించి చాలా కారణాలున్నాయని.. నీతి ఆయోగ్ కూడా చాలా కారణాలు చెప్పిందన్నారు. ముఖ్యంగా డబ్బులు లేకపోవటమే మొదటి కారణమని భావిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా గ్రామాల్లో బస్సు సౌకర్యం లేని పరిస్థితి కూడా కారణమే అని చెప్పుకొచ్చారు.

డ్రాప్ అవుట్లలో ఎక్కువగా ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులే ఉంటున్నారని.. ఈ పరిస్థితిని నివారించేందుకు గుజరాత్‌లో నమో లక్ష్మి అనే పథకాన్ని అమలు చేస్తున్నారని తెలంగాణ రక్షణ చీఫ్ అన్నారు. డైరెక్ట్‌గా డ్రాప్ అవుట్ అవుతున్న విద్యార్థుల ఖాతాల్లోకే ఏటా రూ.928 కోట్లు జమ చేస్తున్నారని తెలిపారు. దీని కారణంగా అక్కడ డ్రాప్ అవుట్లలో 16 శాతం తగ్గిందన్నారు. తెలంగాణలో కూడా అలాంటి పథకాన్ని అమలు చేస్తే డ్రాప్ అవుట్ల సంఖ్య తగ్గుతుందని అభిప్రాయపడ్డారు. పది తరగతి నుంచి ఇంటర్‌కు వెళ్లే విద్యార్థుల్లో డ్రాప్ అవుట్లు ఎక్కువగా విద్యార్థినిలే ఉంటున్నారని ముఖ్యమంత్రి చెబుతున్నారని.. కానీ ఆయన లెక్కలు తప్పన్నారు. 10 నుంచి ఇంటర్‌కు వెళ్తున్న ఆడవాళ్ల సంఖ్య 77.4 శాతంగా ఉంటే మగవాళ్ల సంఖ్య 68.4 శాతంగా ఉందని తెలిపారు. అబ్బాయిలే 51 శాతం ఫెయిల్ అవుతున్నారని... గంజాయి తీసుకోవటం, చదువును నిర్లక్ష్యం చేయటం కారణంగా ఈ పరిస్థితి ఉందని కవిత పేర్కొన్నారు.

ఇది వావివరసలు తెలిసినోడు చేసే పనేనా..?



ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తన సోదరుడు, ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తనకు తండ్రి వయసున్న చంద్రబాబుకు శుభలేఖ అందిస్తే చెట్టాపట్టాల్ అంటారా..? అని ప్రశ్నించారు. ఆత్మీయ బంధాలకు అడ్డమైన సంబంధాలు అంటగడతారా..? అని నిలదీశారు. ఇది వావివరసలు తెలిసినోడు చేసే పనేనా..? అని ఆగ్రహం వ్యక్తంచేశారు. సమాజంపట్ల విలువలు ఉన్నోడు రాసే రాతలేనా..? అని మండిపడ్డారు. మనిషై పుడితే ఆడబిడ్డ మీద వేసేవి ఇలాంటి నిందలేనా అంటూ తీవ్ర అసహనం వ్యక్తంచేశారు.
క్షి పత్రికలో తనపై రాసిన కథనాన్ని తప్పుపడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. పెళ్లి పిలుపులోనూ రాజకీయ కోణం వెదుకుతారా అని షర్మిల మండిపడ్డారు. నాడు తన పిల్లల పెళ్లిళ్లకు చంద్రబాబును వైఎస్ ఆహ్వానించారని, అంటే వైఎస్ కూడా చంద్రబాబుతో చెట్టపట్టాల్ వేసుకొని తిరిగినట్లా..? అని ప్రశ్నించారు. ఆడబిడ్డలపై నిందలు వేయడమే జగన్ పత్రిక విధానమా..? అని మండిపడ్డారు. ఇది వైసీపీ అండ్ కో నీచపు బుద్ధికి, దిగజారుడు సంస్కారానికి పరాకాష్ట అని అన్నారు.
ఇలాంటి రాతలకు సంజాయిషీ జగన్ ఇస్తారా.. సాక్షితో ఇప్పిస్తారా..? అని షర్మిల ప్రశ్నించారు. సాక్షి దినపత్రికలో రాసిన కథనం తీవ్ర అభ్యంతరకరమని విమర్శించారు. తనకు, తన కుటుంబానికి జరిగిన వ్యక్తిత్వ హననమని అభివర్ణించారు. అక్కచెల్లెమ్మల మీద అమితమైన ప్రేమ అని చెప్పే మీరు.. మీ పత్రికలో ఇలాంటి చెట్టాపట్టాల్ వార్తను ఎలా సమర్థించుకుంటారు..? అని నిలదీశారు. ఆత్మీయ బంధాలకు తప్పుడు అర్థాలు వెతుకుతున్నారంటే మీ ఆలోచనా విధానం ఎంత కలుషితమైందో అర్థమవుతోందని ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టారు.

మోదీ సమర్థుడైన నాయకుడంటూ ట్రంప్ కితాబు

- మనీలాలో ఆసియాన్ సమావేశాల సందర్భంగా ప్రశంసలులిలి
- క్వాడ్ కూటమి విజయవంతమైన భాగస్వామ్యమన్న అమెరికా అధ్యక్షుడు
- భారత్, అమెరికా, జపాన్ మధ్య మరింత బలపడనున్న బంధంలిలి
- రేర్ ఎర్త్ ఖనిజాల ఉత్పత్తిపై మూడు దేశాల ప్రత్యేక దృష్టిలిలి
- జపాన్ ప్రధాని కూడా టఫ్ అంటూ ట్రంప్ వ్యాఖ్యలులిలి
- ఆసియా పర్యటనలో భాగంగా చైనాలోనూ ట్రంప్ పర్యటనలిలి



అమెరికా, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ప్రధాని మోదీపై ప్రశంసలు కురిపించారు. మోదీ చాలా టఫ్ అని, సమర్థుడైన నాయకుడని కితాబునిచ్చారు. ఫిలిప్పీన్స్ రాజధాని మనీలాలో జరుగుతున్న 23వ ఆసియాన్ సమావేశాల్లో పాల్గొనేందుకు వెళ్లిన ట్రంప్ అక్కడ ప్రధాని మోదీపై ప్రశంసలు కురిపించారు. ఆసియాన్ సమావేశాల నేపథ్యంలో క్వాడ్ దేశాల కూటమి నేతలైన భారత ప్రధాని మోదీ, ఆస్ట్రేలియా ప్రధాని ఆంతొనీ ఆల్బనీస్, జపాన్ ప్రధాని టకాయిచీతో కలిసి ట్రంప్ మరో సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారితో కలిసి ఫొటో దిగే సమయంలో మోదీ చాలా టఫ్ అని కామెంట్ చేశారు.
ఆ తరువాత జపాన్ ప్రధాని వైపు చూస్తూ ఆమె ఇంకా టఫ్ అని అన్నారు.
ఈ సందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ క్వాడ్ కూటమి ప్రపంచంలో అత్యంత విజయవంతమైన భాగస్వామ్యాల్లో ఒకటని అన్నారు. క్వాడ్ కూటమి దేశాలైన భారత్, అమెరికా, జపాన్ రేర్ ఎర్త్ ఖనిజాల ఉత్పత్తిని పెంచేందుకు కృషి చేస్తున్నాయని అన్నారు. 'మాకు కావాల్సినవి మేము 10 నెలల్లో సమకూర్చుకోగలము. రేర్ ఎర్త్ ఖనిజాలను భారీ స్థాయిలో ఉత్పత్తి చేసుకుంటున్నాము. జపాన్, ఇండియా.. ఇలా మేమంతా ముందువరుసలోనే ఉన్నాము' అని అన్నారు.ప్రస్తుతం మూడు రోజుల ఆసియా పర్యటనలో ఉన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆ తరువాత చైనాలో కూడా పర్యటిస్తారు. అక్కడ చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో సమావేశం అవుతారు. ఈ పర్యటనలో ఉత్తరకొరియా అధినేత కిమ్ జాంగ్ ఉన్‌తో కూడా సమావేశమయ్యే అవకాశం ఉందని చెప్పారు. ఇక ఆసియాన్ సమావేశాల్లో పాల్గొనేందుకు భారత ప్రధాని మోదీ కూడా వెళ్లిన విషయం తెలిసిందే. నవంబర్ 15న ప్రారంభమైన ఆసియాన్ వార్షిక సమావేశాలు నేటితో ముగుస్తాయి.

ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌పై ఢిల్లీ హైకోర్టు తీవ్ర అసహనం

- కోర్టు ధిక్కరణ కేసులో సమాధానాలు దాఖలు చేయకపోవడంపై ఆగ్రహం
- ఇకపై గడువు పొడిగించేది లేదని ధర్మాసనం స్పష్టీకరణ
- చివరిసారిగా మూడు వారాల గడువు ఇచ్చిన న్యాయస్థానం
- గడువులోగా సమాధానాలు ఇవ్వకపోతే వాదనల హక్కు కోల్పోతారని హెచ్చరిక
- మాజీ సీఎం కేజ్రీవాల్‌తో పాటు మనీష్ సిసోడియాకు కోర్టు హెచ్చరిక
- ఢిల్లీ మద్యం విధానం కేసులో ట్రయల్ కోర్టు తీర్పుపై సీబీఐ అప్పీల్
- నిందితులను నిర్దోషులుగా విడుదల చేయడాన్ని సవాలు చేసిన సీబీఐ
- జస్టిస్ స్వర్ణకాంత శర్మ విచారణ నుంచి తప్పుకోవాలని కేజ్రీవాల్ పిటిషన్
- సిసోడియా సహా పలువురు ఆప్ నేతల నుంచి అభ్యర్థనలు
- న్యాయమూర్తి తప్పుకోవాలన్న విజ్ఞప్తులను తిరస్కరించిన హైకోర్టు
- న్యాయమూర్తి ఎదుట హాజరుకాబోమంటూ నేతల లేఖలు

ఢిల్లీ, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) అధినేత, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌తో పాటు పార్టీ నేతలపై ఢిల్లీ హైకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. కోర్టు ధిక్కరణ కేసులో ఇప్పటివరకు సమాధానాలు దాఖలు చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇకపై గడువు పొడిగించేది లేదని స్పష్టం చేస్తూ.. చివరిసారిగా మూడు వారాల సమయం ఇచ్చింది. ఈలోగా సమాధానాలు సమర్పించకపోతే తమ వాదనలు వినిపించే హక్కును కోల్పోతారని హెచ్చరించింది
ఢిల్లీ మద్యం విధానం కేసులో కేజ్రీవాల్, మనీష్ సిసోడియా తదితర నిందితులను ట్రయల్ కోర్టు నిర్దోషులుగా విడుదల చేసింది. ఈ నిర్ణయాన్ని సవాలు చేస్తూ సీబీఐ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌ను జస్టిస్ స్వర్ణకాంత శర్మ విచారిస్తున్న సమయంలో.. కేజ్రీవాల్, సిసోడియా తదితరులు ఆమె విచారణ నుంచి తప్పుకోవాలని కోరుతూ పిటిషన్లు దాఖలు చేశారు. అయితే న్యాయమూర్తి ఆ అభ్యర్థనలను తిరస్కరించారు. దీంతో కేజ్రీవాల్, సిసోడియా తదితరులు ఆమె ఎదుట వ్యక్తిగతంగా లేదా న్యాయవాదుల ద్వారా హాజరుకాబోమని లేఖలు రాశారు. ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ స్వర్ణకాంత శర్మపై సామాజిక మాధ్యమాల్లో చేసిన వ్యాఖ్యలు, పోస్టులు, వీడియోల నేపథ్యంలో కోర్టు ధిక్కరణ చర్యలు ప్రారంభమయ్యాయి .ఈ కోర్టు ధిక్కరణ వ్యవహారంలో అరవింద్ కేజ్రీవాల్ తో పాటు మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా, ఆప్ నేతలు సౌరభ్ భరద్వాజ్, సంజయ్ సింగ్, దుర్గేశ్ పాఠక్, వినయ్ మిశ్రా, దేవేష్ విశ్వకర్మ తదితరులు ఉన్నారు. ఈ రోజు (మంగళవారం) ఈ కేసు విచారణ సందర్భంగా జస్టిస్ నవీన్ చావ్లా, జస్టిస్ అరుణ్ భరద్వాజ్‌లతో కూడిన



ధర్మాసనం ఆప్ నేతల తీరుపై అసహనం వ్యక్తం చేసింది. కేసుకు సంబంధించిన పత్రాలు అందలేదని నేతల తరఫు న్యాయవాదులు చెప్పారు. అయితే రిజిస్ట్రీ నుంచి అందిన నివేదిక ప్రకారం అవసరమైన పత్రాల పంపిణీ పూర్తయిందని ధర్మాసనం పేర్కొంది. ఈ సందర్భంగా న్యాయస్థానం.. 'మమ్మల్ని ఆటపట్టిస్తున్నారా? ఇకపై మీకు సమయం ఇవ్వబోం. ఇప్పుడే సమాధానాలు దాఖలు చేయండి. లేకపోతే ఆ హక్కును మూసివేస్తాం' అంటూ తీవ్రంగా హెచ్చరించింది.

పూర్తిగా కోలుకున్న రాప్తాడు నిందితుడు హేమంత్

బుధవారం ఉదయం డిశ్చార్జ్‌కు వైద్యుల నిర్ణయం..

- కర్నూలు జీజీహెచ్‌లో నాలుగు రోజులుగా చికిత్స
- హేమంత్ ఆరోగ్య పరిస్థితి పూర్తిగా మెరుగుపడిందన్న వైద్యులు
- కార్డియాలజీ, జనరల్ సర్జరీ, ఆర్థో వైద్యుల పర్యవేక్షణలో చికిత్స
- సాధారణ స్థితికి చేరుకున్న బీపీ, పల్స్, ఈసీజీ రిపోర్టులు
- కోర్టు ఆదేశాల మేరకు మెరుగైన వైద్య సేవలు
- బుధవారం ఉదయం ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్
- వైద్య నివేదికను న్యాయమూర్తికి సమర్పించనున్న పోలీసులు
- న్యాయస్థానానికి నివేదిక అందించిన అనంతరం తదుపరి చర్యలు
- డిశ్చార్జ్ తర్వాత హేమంత్‌ను అనంతపురానికి తరలించేందుకు ఏర్పాట్లు
- హేమంత్ ఆరోగ్య పరిస్థితిపై జీజీహెచ్ సూపరింటెండెంట్ వెల్లడి

కర్నూలు, నవంబర్ 17:
రాప్తాడు కేసులో నిందితుడిగా ఉన్న హేమంత్ ఆరోగ్య పరిస్థితి పూర్తిగా మెరుగుపడింది. గత నాలుగు రోజులుగా కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (జీజీహెచ్)లో వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్న అతడు ప్రస్తుతం కోలుకున్నట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు వెల్లడించారు. కోర్టు ఆదేశాల మేరకు హేమంత్‌కు మెరుగైన వైద్య సేవలు అందించినట్లు తెలిపారు. ప్రస్తుతం అతడి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉండటంతో బుధవారం ఉదయం ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేయనున్నట్లు ప్రకటించారు.

వైద్యుల ప్రత్యేక పర్యవేక్షణలో చికిత్స

హేమంత్‌కు కార్డియాలజీ, జనరల్ సర్జరీ, ఆర్థోపెడిక్ విభాగాలకు చెందిన వైద్య నిపుణుల బృందం చికిత్స అందించింది. వివిధ విభాగాల వైద్యులు ఎప్పటికప్పుడు అతడి ఆరోగ్య పరిస్థితిని పరిశీలిస్తూ అవసరమైన వైద్య సేవలు అందించారు. చికిత్స సమయంలో బీపీ, పల్స్‌తో పాటు ఈసీజీ పరీక్షలు నిర్వహించగా నివేదికలన్నీ సాధారణ స్థాయిలో ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు.

బుధవారం ఆసుపత్రి నుంచి విడుదల

నిందితుడు హేమంత్ ఆరోగ్యం పూర్తిగా మెరుగుపడటంతో ఇక ఆసుపత్రిలో చికిత్స కొనసాగించాల్సిన అవసరం లేదని వైద్యులు



భావించారు. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం డిశ్చార్జ్ చేయాలని నిర్ణయించారు. ఈ విషయాన్ని కర్నూలు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు వెల్లడించారు.

అనంతపురానికి తరలింపు

హేమంత్ డిశ్చార్జ్‌కు సంబంధించిన వైద్య నివేదికను పోలీసులు న్యాయమూర్తికి సమర్పించనున్నారు. న్యాయస్థానానికి నివేదిక అందించిన అనంతరం కోర్టు ఆదేశాలు, నిబంధనల ప్రకారం నిందితుడిని అనంతపురానికి తరలించనున్నారు.
ఈ పరిణామంతో రాప్తాడు కేసులో తదుపరి చర్యలపై ఆసక్తి నెలకొంది.



బ్యాంక్ నిఫ్టీ చరిత్రలోనే తొలిసారి 62,000 దాటి కొత్త ఆల్-టైమ్ హై

నవంబర్ 17: అమెరికా నిబంధనల ప్రభావంతో ఆసియా మార్కెట్లు నష్టాల్లో పయనించినప్పటికీ, దేశీయ స్టాక్ మార్కెట్లు మాత్రం మంగళవారం (నవంబర్ 17) అద్భుతమైన ప్రతిభ కనబరిచాయి. ముడిచమురు ధరలు తగ్గడం, బ్యాంకింగ్ షేర్లలో భారీ కొనుగోళ్లు వెల్లువెత్తడంతో సూచీలు రెండో రోజు కూడా లాభాలతో ముగిశాయి.

బీఎస్ఈ సెన్సెక్స్ (దీంజు ూావఅంవఱ): 427.40 పాయింట్లు (0.52%) లాభపడి 82,532.19 వద్ద స్థిరపడింది. ఇంట్రాడేలో సెన్సెక్స్ 82,897 వరకు వెళ్లింది.

ఎన్ఎస్ఈ నిఫ్టీ (చీంజు చీఱట్ఎ): 96.30 పాయింట్లు (0.38%) పెరిగి 25,387.40 వద్ద ముగిసింది. ట్రేడింగ్ సమయంలో నిఫ్టీ ఒక దశలో 25,501 తాకింది. (ఫిబ్రవరి 26, 2026 తర్వాత నిఫ్టీ తొలిసారిగా ఇంట్రాడేలో 25,500 మార్కును తాకడం విశేషం)..యజూస్త్రబ్యాంకింగ్ షేర్ల జోరు: నిఫ్టీ బ్యాంక్ ఇండెక్స్ చరిత్రలోనే తొలిసారిగా 62,000 పాయింట్ల మైలురాయిని దాటి సరికొత్త ఆల్-టైమ్ హై (62,324.55 పాయింట్లు) నమోదు చేసింది. పంజాబ్ నేషనల్ బ్యాంక్ (4% పైగా), కెనరా బ్యాంక్, ఎస్బీఐ, యూనియన్ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్ షేర్లు మంచి లాభాలను ఆర్జించాయి.

తగ్గిన క్రూడ్ ఆయిల్ ధరలు: బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర బ్యారెల్‌కు 92 డాలర్ల దిగువకు పడిపోవడం భారత ఆర్థిక వ్యవస్థకు మరింత ఊతమిచ్చింది.

బలపడిన రూపాయి: క్రూడ్ ధరల పతనం కారణంగా డాలర్‌తో రూపాయి మారకం విలువ 93.92కి బలపడింది.


విదేశీ పెట్టుబడులు పెట్టుబడులు ఏకంగా రూ. 84,166 కోట్లకు చేరాయి. రూపాయి బలపడుతుండటంతో, అమెరికా బాండ్ ఈల్డ్స్ ఎక్కువగా ఉన్నప్పటికీ విదేశీ మదుపర్లు భారత బాండ్లు, ఈక్విటీల వైపు ఆకర్షితులవుతున్నారు. ఆటోమొబైల్ రంగానికి చెందిన టాటా మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, మారుతి సుజుకి, ఐషర్ మోటార్స్ షేర్లు 0.6% నుంచి 1% వరకు లాభపడ్డాయి. మాక్స్ హెల్త్‌కేర్, సన్ ఫార్మా, అపోలో హాస్పిటల్స్ వంటి హెల్త్‌కేర్ షేర్లు కూడా సానుకూలంగా ముగిశాయి.

నోయల్‌కు జిమ్మీ షాక్!



న్యూఢిల్లీ: టాటాల కుటుంబంలోనూ కలహాలు పెరుగుతున్నాయి. తాజాగా దివంగత రతన్ టాటా సోదరుడు జిమ్మీ టాటా కూడా టాటా ట్రస్ట్స్ చైర్మన్ నోయల్ టాటాకు వ్యతిరేకంగా గళం విప్పారు. టాటా సన్స్ షేర్లను ముమ్మాటికీ స్టాక్ ఎక్స్ఛేంజ్‌ల్లో నమోదు (లిస్టింగ్) చేయాల్సిందేనని స్పష్టం చేశారు. కంపెనీ చైర్మన్‌గా నటరాజన్ చంద్రశేఖరన్ పునర్నియామకాన్ని ఆయన సమర్థించారు. చంద్రశేఖరన్ నిర్వహణలో అనేక టాటా కంపెనీలు అప్పుల భారాన్ని తగ్గించుకుని లాభాల్లో నడుస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. లిస్టింగ్‌ను తప్పించుకునేందుకు టాటా సన్స్‌ను చిన్న కంపెనీలుగా విభజిస్తే అది టాటా గ్రూపుతో పాటు టాటా కంపెనీల వాటాదారులకూ చేటు చేస్తుందని హెచ్చరించారు. నోయల్ టాటా ఇలాంటి ప్రయత్నాలేవీ చేయకుండా ఉండేలా టాటా సన్స్ షేర్ల లిస్టింగ్ కోసం ఆర్‌బీఐ నిర్దిష్ట కాలపరిమితిని విధించాలని కోరారు. లిస్టింగ్‌తో టాటా ట్రస్ట్‌ల దాతృత్వ కార్యకలాపాలకు విఘాతం కలుగుతుందన్న నోయల్ వాదనను కూడా జిమ్మీ తోసిపుచ్చారు. నిజానికి లిస్టింగ్‌తో టాటా సన్స్, నిర్వహణ మరింత పారదర్శకంగా మారుతుందన్నారు.నోయల్‌ది అధికార దాహం: టాటా సన్స్‌ను నోయల్ దొడ్డిదారిన చేజిక్కించుకోవాలని చూస్తున్నారని, కంపెనీపై పూర్తి పెత్తనం కోసం ఆయన చేస్తున్న ప్రయత్నాలనూ జిమ్మీ టాటా తప్పు పట్టారు. తన కుటుంబ సభ్యులను మాత్రమే టాటా ట్రస్ట్స్‌లో సభ్యులుగా చేర్చడం ద్వారా ఆయన ఇందుకోసం పావులు కదుపుతున్నారని దుయ్యబట్టారు. అందులో భాగంగానే ఇటీవల తన కుమారుడు నివెల్లే టాటాను టాటా ట్రస్ట్స్‌లో ట్రస్టీగా నియమించారని అన్నారు. ఇలాంటి చర్యలు టాటా ట్రస్ట్స్ వ్యవస్థాపకుల ఆశయాలకే వ్యతిరేకమని జిమ్మీ పేర్కొన్నారు.టాటా సన్స్‌ను లిస్ట్ చేయాల్సిందే.: ఎన్‌బీఎఫ్‌సీ అప్పర్ లేయర్ నిబం ధనలకు లోబడి టాటా సన్స్‌ను తప్పనిసరిగా లిస్ట్ చేయాల్సిందేనని ఆర్‌బీఐ సీనియర్ అధికారి ఒకరు స్పష్టం చేశారు.

స్వీట్లు, మసాలా ఆహారాలు, కొవ్వులు తిన్నాక కడుపునొప్పి వస్తుందా.



పండుగలు, వేడుకల సమయంలో నూనెలో వేయించిన పదార్థాలు, మసాలా కూరలు, స్వీట్లు వంటి రకరకాల ఆహారాలను ఎక్కువగా తీసుకోవడం సాధారణం. ఇలాంటి విందు తర్వాత కడుపునొప్పి వస్తే చాలామంది అతిగా తినడం వల్లేనని భావిస్తారు. అయితే అకస్మాత్తుగా తీవ్రమైన కడుపునొప్పి రావడం, దాంతోపాటు వాంతులు, జ్వరం లేదా పొత్తికడుపు ఉబ్బరం కనిపించడం సాధారణ జీర్ణ సమస్య కాదని నిపుణులు తెలియజేస్తున్నారు. ఇవి శస్త్రచికిత్స అవసరమయ్యే అత్యవసర పరిస్థితులకు సంకేతాలు అయ్యే వీలు ఉంటుంది. నొప్పి ఎక్కడ మొదలైంది, ఎటువైపు వ్యాపిస్తోంది అనే విషయాలు సమస్యను గుర్తించడంలో వైద్యులకు సహాయపడతాయి.

కొవ్వు పదార్థాలను అధికంగా తింటే..

కొవ్వు పదార్థాలు ఎక్కువగా తీసుకున్న తర్వాత పిత్తాశయంలో రాళ్లు ఉన్నవారికి తీవ్రమైన నొప్పి వచ్చే అవకాశం ఉంటుంది. పిత్తాశయం ఆహారంలోని కొవ్వును జీర్ణం చేయడానికి అవసరమైన పిత్తరసాన్ని నిల్వ చేస్తుంది. అందులో కొలెస్ట్రాల్, ఇతర పదార్థాలు గట్టిపడి రాళ్లుగా ఏర్పడతాయి. ఈ రాళ్లలో ఏదైనా పిత్తరసం బయటకు వెళ్లే మార్గాన్ని అడ్డుకుంటే కుడివైపు పక్కటెముకల కింద లేదా పొత్తికడుపు పైభాగంలో నొప్పి మొదలవుతుంది. ఈ నొప్పి వెన్ను లేదా కుడి భుజం వైపు వ్యాపించి కొన్ని గంటలపాటు ఉంటుంది. వికారం, వాంతులు కూడా వస్తాయి. పిత్తాశయంలో వాపు ఏర్పడితే దాన్ని తీవ్రమైన పిత్తాశయ వాపు అంటారు. ఇలాంటి సందర్భాల్లో ఆసుపత్రిలో చికిత్సతోపాటు పిత్తాశయాన్ని తొలగించే శస్త్రచికిత్స అవసరమవుతుంది. అలాగే పిత్తాశయ రాళ్లు లేదా అధికంగా మద్యం తీసుకోవడం వల్ల క్లోమగ్రంథిలో వాపు వచ్చే వీలు ఉంటుంది. దీనివల్ల పొత్తికడుపు పైభాగంలో తీవ్రమైన నొప్పి వచ్చి వెన్ను వరకు వ్యాపిస్తుంది. వాంతులు, జ్వరం, గుండె వేగంగా కొట్టుకోవడం కూడా కనిపిస్తాయి. తీవ్రమైన సందర్భాల్లో మూత్రపిండాలు, ఊపిరితిత్తులు సహా ఇతర అవయవాలపై ప్రభావం పడే ప్రమాదం ఉంటుంది.

అపెండిసైటిస్ అయితే..

అపెండిసైటిస్ సమస్యలో మొదట నాభి చుట్టూ నొప్పి మొదలై క్రమంగా పొత్తికడుపు కుడి దిగువ భాగానికి చేరుతుంది. నడిచినప్పుడు, దగ్గినప్పుడు లేదా కదిలినప్పుడు నొప్పి పెరుగుతుంది. ఆకలి తగ్గడం, వికారం, వాంతులు, జ్వరం కూడా ఉంటాయి. సాధారణంగా అపెండిక్స్‌ను శస్త్రచికిత్స ద్వారా తొలగించాల్సి ఉంటుంది. అది పగిలితే ఇన్ఫెక్షన్ పొత్తికడుపు అంతటా వ్యాపించి ప్రమాదకర పరిస్థితి ఏర్పడుతుంది. పేగుల్లో అడ్డంకి ఏర్పడినప్పుడు నొప్పి అలలుగా రావడం, పొత్తికడుపు ఉబ్బడం, వాంతులు, మలం లేదా గ్యాస్ బయటకు రాకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. గతంలో పొత్తికడుపు శస్త్రచికిత్స చేయించుకోవడం, హెర్నియా లేదా కణితులు ఉండడం దీనికి కారణాలు అవుతాయని నిపుణులు చెబుతున్నారు. పేగులకు రక్తప్రసరణ తగ్గి వాటి గోడలు దెబ్బతినే ప్రమాదం కూడా ఉంటుంది. అలాగే కడుపు లేదా పేగుల్లోని పుండు రంధ్రం పడితే అకస్మాత్తుగా తీవ్రమైన నొప్పి, పొత్తికడుపు బిగుసుకుపోవడం, తాకితే నొప్పి రావడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. జీర్ణరసాలు పొత్తికడుపులోకి చేరడం వల్ల తీవ్రమైన ఇన్ఫెక్షన్ వస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో అత్యవసర శస్త్రచికిత్స, యాంటీబయాటిక్ మందులు అవసరమవుతాయి.

పథ్యం చేయాలా? వద్దా? ఆయుర్వేదంలో ఆహార నియమాల అసలు రహస్యం ఇదే!



అమర కోశం ప్రకారం.. పథ్యం అంటే హితకరమైనది. మనకు అనుకూలమైనది. అపథ్యం అంటే అహితకరమైనది. అనుకూలమైన పథ్యాలు, అనుకూలం కాని పథ్యాలు అన్నీ వైద్యశాస్త్రంలో ఉంటాయి. మధుమేహ రోగులకు పిండి పదార్థాలు, మధుర పదార్థాలు, తియ్యని పానీయాలు అపథ్యం అని ఆయుర్వేదం చెప్పింది. తీయని పదార్థాలు ఎకువగా తీసుకోవడం అనేది మధుమేహానికి కారణమని కూడా చెప్పారు. ఇప్పటి వైద్యం ఇంతకుమించి ఏం చెప్పలేదు. లోలాంబరాజు రచించిన వైద్య జీవనం అనే గ్రంథంలో పథ్యం గురించి ఎంతో ఆధునికంగా వివరించారు. హెల్త్ కేర్ రంగంలో ఆహారం, జీవనశైలి, ప్రాముఖ్యత గురించి చాలా అద్భుతంగా చెప్పారు. దినచర్యలో భాగంగా శరీర ధర్మాన్ని బట్టి, రుతువులను అనుసరించి గట్ హెల్త్‌ని ఇబ్బంది పెట్టకుండా ఆహారాన్ని తీసుకుంటే ఔషధాల అవసరం ఏముంటుంది? సమతుల ఆహారం తీసుకోకపోతే ఎన్ని మందులు వాడినా ఎలాంటి ప్రయోజనం ఉండదు.

నాటు వైద్యాలు, ట్రైబల్ వైద్యాలు, గచ్చాకు-పిచ్చాకు వైద్యాలతో ప్రాక్టీస్ చేసేవారు నిరంతరం చెప్పేదొకటే. గొడ్డుకారంతో అన్నం తినండి, దుంపలు తినకండి, వంకాయ తినకండి, పచ్చళ్లు తినకండి, ఒట్టి చేపలు తినకండి, గుమ్మడికాయ తినకండి.. అంటూ పథ్యం పేరుతో తినకూడని అంశాలు చెబుతూ ఉంటారు. చేయాల్సిన పనుల కింద చేయకూడని పనుల గురించి చెబుతారు. కొంతమంది ఆయుర్వేద వైద్యులు కూడా ఇలాగే చెప్పడం మొదలుపెట్టారు. దీనికి తోడు ఇంగ్లిష్ వైద్యుల దుష్ప్రచారం, ప్రతిఘటించే వాళ్లు లేకపోవడం ఇతరత్రా కారణాలవల్ల ఆయుర్వేదంలో పథ్యం ఓ బ్రహ్మ పదార్థంలా మారింది.

పథ్యం అనేక అంశాలపై ఆధారపడి ఉంటుంది. దీన్ని లోతుగా అర్థం చేసుకోవడం అవసరం. 'అడిగేవాడికి చెప్పేవాడు లోకువ' అన్నట్లు.. అపోహలు పెట్టుకునే వారు కూడా తమ చుట్టూ ఆయుర్వేదం వాడిన వాళ్ల అనుభవాలు సేకరించుకోవాల్సిన అవసరం ఉంది. ఏమీ తెలుసుకోకుండా కేవలం ఒక వైద్యశాస్త్రం చెప్పిందే వేదమని నమ్మడం వల్ల, నిజమైన ఆయుర్వేద అభివృద్ధిని దూరం చేసుకోవడం వల్ల ప్రజలే నష్టపోతారు. ఆయుర్వేద చికిత్సతో కీళ్ల వాతం, కీళ్లు గట్టిపడి చేతులు ఎత్తలేక పోవడం, ఆర్థరైటిస్, లివర్ జబ్బులు, వెన్ను నొప్పి సమస్యలు, క్లోమ గ్రంథి పైన వాపు తదితర రుగ్మతలు చాలా బాగా తగ్గుతున్నాయి. అనేక కారణాల వల్ల దెబ్బతిన్న జీవశక్తి.. ఆయుర్వేదంతో కరెక్ట్ అవుతుంది. గట్ హెల్త్ గణనీయంగా అభివృద్ధి చెందుతుంది. లివర్ పనితీరు మెరుగవుతుంది. మందులు అవసరం లేకుండా గ్యాస్, ఎసిడిటీ తగ్గి ప్రశాంతమైన నిద్ర పడుతుంది. శరీరం తేలికపడి ఆరోగ్యకరమైన నడక మొదలవుతుంది. చాలా ఆయుర్వేద ఔషధాలలో గుగ్గులు ఉండటం వల్ల రక్తనాళాలలో పేరుకుపోయిన కొవ్వు తగ్గుతుంది. ఎలాంటి ఎక్స్‌ట్రా డైటింగ్ అవసరం లేకుండానే శరీర బరువు తగ్గుతారు.పూర్వం వైద్యులు చికిత్సలో భాగంగా పథ్యం కూరలు తీసుకోమని చెప్పేవారు. నీరు నిండిన కాయగూరలు సొరకాయ, బీరకాయ, పొట్లకాయ, దొండ, బెండ, తెల్ల గుమ్మడి, గోరుచిక్కుడు, లేత బీన్స్, ముసకాడలు, కాకర లాంటివి తినాలని సూచించేవారు. పులుపు, కారం, మసాలాలు, తగ్గించమని చెప్పేవారు. పెరుగు బదులు మజ్జిగ, పప్పు కట్టు, ఉడకబెట్టిన గుడ్లు, మాంసాహారంలో చేపలు తినాలనేవారు. ఇలాంటి పథ్యం అల్లోపతి వైద్యులు కూడా చెబుతూ ఉంటారు. ఎలా వచ్చి చేరిందో కానీ, ఒక భావజాలం ఆయుర్వేదాన్ని అల్లిబిల్లిగా అల్లుకుంది. అవి తొలగిస్తే నిజమైన ఆయుర్వేదం వెలుగులోకి వస్తుంది. కుత్రుతం కుపరీక్షితం లాగా ఏది పరీక్షించకుండా, ఏదీ చూడకుండా, ఏది సరిగ్గా అర్థం చేసుకోకుండా, గుడ్డిగా నమ్మకూడదని పంచతంత్రం చెబుతుంది.

పిల్లల్లో మెదడువాపు..

ఈ లక్షణాలు కనిపిస్తే అస్సలు నిర్లక్ష్యం చేయొద్దు!




పిల్లల్లో మెదడువాపు సమస్య గురించి వినే ఉంటారు. మొదడులో ఇన్ఫెక్షన్ లేదా ఇన్ఫ్లమేషన్ వల్ల ఈ వ్యాధి వస్తుంది. సాధారణంగా బ్యాక్టీరియా, వైరస్, ఫంగస్‌ల వల్ల మెదడువాపు వస్తుంది. కొన్నిసార్లు వ్యాధి నిరోధకత వల్ల కూడా మెదడువాపు వస్తుంది. మెదడువాపు ఇన్ఫెక్షన్ సీరియస్ కండీషన్. కొంతమందిలో మెదడువాపు తీవ్రంగా ఉంటే మరణానికి దారితీస్తుంది. దీన్నుంచి కోలుకున్న వాళ్లలో సుదీర్ఘకాలం కొన్ని అనారోగ్య సమస్యలు ఉంటాయి. బ్రెయిన్ ఇన్ఫెక్షన్ నుంచి రికవరీ అయిన తర్వాత వాళ్ల ప్రవర్తన, మాట, ఎదుగులలో ఇబ్బందులు ఉంటాయి. కాబట్టి కొంతకాలంపాటు రిహాబిలిటేషన్ కేర్ అవసరం. అలాగే వైద్యులు సూచించినంత కాలం మందులు వాడాలి.

ఎలా తెలుసుకోవాలి?

మెదడువాపుని తొందరగా గుర్తించి, సరైన వైద్యం చేయించాలి. చిన్న పిల్లలకు చాలాసార్లు జ్వరం, జలుబు వస్తాయి. మెదడువాపు వచ్చినా ఈ లక్షణాలు ఉంటాయి. కాబట్టి తల్లిదండ్రులు మెదడువాపుని పసిగట్టలేరు. మెదడువాపు ఉన్న పిల్లల్లో జ్వరం, దగ్గు, జలుబు, వాంతులు, విరేచనాలు ఉంటాయి. ఫ్లూ జ్వరం బారినపడిన పిల్లల్లోనూ ఈ లక్షణాలు ఉంటాయి. అయితే..

మెదడువాపు ఉన్న పిల్లలు మగతగా ఉంటారు. కొంతమందికి ఫిట్స్ వస్తాయి. అధిక జ్వరం వల్ల పిల్లలకు ఫిట్స్ రావొచ్చు. అంతమాత్రాన వాళ్లకు మెదడువాపు వచ్చిందని భ్రమ పడొద్దు. పిల్లలకు అధిక జ్వరం వల్ల ఫిట్స్ వచ్చి తగ్గిన తర్వాత స్పృహలోకి వస్తారు. జ్వరం తగ్గగానే చలాకీగా ఉంటారు. ఆడుకునే ప్రయత్నం చేస్తారు. అదే మెదడువాపు ఉంటే.. ఫిట్స్ తగ్గిన తర్వాత స్పృహలో ఉండరు. మెదడువాపు ఉన్న పిల్లల్లో జ్వరంతోపాటు మగత ఉంటుంది. ఎక్కువగా నిద్రపోతారు. అతిగా స్పందిస్తారు.



వన్ మోర్ ఛాన్స్

కాల్పుల ఘటన తర్వాత రీఎంట్రీ ఇచ్చిన టైగర్ ష్రాఫ్!

ముంబైలోని జుహులో తన కారుపై జరిగిన కాల్పుల ఘటన నుంచి తృటిలో తప్పించుకున్న బాలీవుడ్ నటుడు టైగర్ ష్రాఫ్ ఎట్టకేలకు సోషల్ మీడియాలోకి రీఎంట్రీ ఇచ్చారు. నుష్రత్ భరూచాతో కలిసి నటిస్తున్న తన కొత్త మ్యూజిక్ సింగిల్ టీజర్‌ను ఆయన అభిమానులతో పంచుకున్నారు. అయితే, ఈ పోస్ట్‌కు ఆయన పెట్టిన "వన్ మోర్ ఛాన్స్, వన్ మోర్ డాన్స్" అనే క్యాప్షన్ ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. అక్టోబర్ 18న జరిగిన కాల్పుల ఘటన తర్వాత, ఆయన చేసిన ఈ పోస్ట్ జీవితంపై మరో అవకాశం అనే అర్థాన్ని ఇస్తోందంటూ నెటిజన్లు చర్చించుకుంటున్నారు.

గత నెల అక్టోబర్ 18న సాయంత్రం 7 గంటల ప్రాంతంలో ఫుట్‌బాల్ ప్రాక్టీస్ ముగించుకుని కారులో వస్తున్న టైగర్ ష్రాఫ్ లక్ష్యంగా దుండగులు కాల్పులు జరిపిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో టైగర్ ప్రాణాలతో బయటపడినప్పటికీ, ఆయన డ్రైవర్ మరియు ఒక వ్యక్తి గాయపడ్డారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న ముంబై క్రైమ్ బ్రాంచ్ పోలీసులు అత్యంత ప్రతిష్టాత్మకంగా దర్యాప్తు చేపట్టి, నవంబర్ 15 నాటికి సుమారు 14 మంది నిందితులను అరెస్ట్ చేశారు. ఈ తీవ్రమైన ఘటన తర్వాత సోషల్ మీడియాకు దూరంగా ఉన్న టైగర్ ష్రాఫ్, ఇప్పుడు తన కొత్త ప్రాజెక్ట్‌తో తిరిగి నుంచి బయటపడిన తర్వాత చేసిన ఈ పోస్ట్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.



ఆ మూవీ సెట్లో టార్చర్ చూపించారు.. నేను చేసిన తప్పు అదే - పూజిత పొన్నాడ!

'వేర్ ఈజ్ ది వెంకటలక్ష్మి' సినిమా షూటింగ్ సమయంలో తాను తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నానని నటి పూజిత పొన్నాడ వెల్లడించారు. బలవంతంగా నటించమంటూ తనను టార్చర్ చేశారని ఏడేళ్ల తర్వాత ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. అప్పట్లో ఇండస్ట్రీకి కొత్త కావడంతో ఎవరితోనూ ఈ విషయాన్ని చెప్పుకోలేకపోయానన్నారు. 'రంగస్థలం' షూటింగ్‌లో రామ్ చరణ్ పడిన కష్టాన్ని కూడా ఆమె గుర్తుచేసుకున్నారు. దీఎ: మీఎన్ష్టబ =వఎనఎ। 17 చీశీజ 2026 3:15ఖూవీ.ష్ట్రుతీవ: ఆ మూవీ సెట్లో టార్చర్ చూపించారు..నేను చేసిన తప్పు అదే - పూజిత పొన్నాడ! ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నంకు చెందిన పూజిత పొన్నాడ ఇంజనీరింగ్ పూర్తి చేసి టాటా కన్సల్టెన్సీ లో ఉద్యోగం చేస్తున్న సమయంలోనే.. తనకంటూ ఒక ఐడెంటిటీ క్రియేట్ చేసుకోవడానికి సినిమా రంగంలోకి అడుగు పెట్టింది. అలా తొలిసారి 2015లో 'ఉప్మా తినేసింది' అనే షార్ట్ ఫిల్మ్ తో కెరియర్ మొదలుపెట్టిన ఈమె.. 2016లో ఊపిరి చిత్రంలో గ్యాలరీ మేనేజర్ గా నటించి.. ఆ తర్వాత రంగస్థలం సినిమాలో ఆది పినిశెట్టి ప్రియురాలిగా పద్మ క్యారెక్టర్ తో ప్రేక్షకులను అలరించింది పూజిత. తర్వాత రాజుగాడు, బ్రాండ్ బాబు, హ్యాపీ వెడ్డింగ్, 7 , కల్కి వంటి చిత్రాలలో కీలక పాత్రలు పోషించిన పూజిత.. తొలిసారి హీరోయిన్ గా నటించిన చిత్రం వేర్ ఈజ్ ది వెంకటలక్ష్మి.. అదే నేను చేసిన తప్పు కూడా.. సమయంలో తనకు టార్చర్ అంటే ఏంటో చూపించారు అంటూ దాదాపు ఏడేళ్ల తర్వాత తాను అనుభవించిన ఇబ్బందులను బయటపెట్టి అందరిని ఆశ్చర్యపరిచింది

ఓటీటీలోకి ప్రశాంత్ నీల్ హారర్ థ్రిల్లర్ '418'.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే!



సంచలన దర్శకుడు ప్రశాంత్ నీల్ సమర్పణలో, టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై తెరకెక్కిన సరికొత్త భయానక హారర్ థ్రిల్లర్ చిత్రం '418'. కీర్తన్ నాదగౌడ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా అక్టోబర్ 23న థియేటర్లలో విడుదలై ప్రేక్షకులను భయాందోళనకు గురిచేసింది. బిగ్ స్క్రీన్ పై ఈ సరికొత్త అనుభూతిని మిస్ అయిన హారర్ మూవీ ప్రియుల కోసం ప్రముఖ డిజిటల్ స్ట్రీమింగ్ ప్లాట్‌ఫాం నెట్‌ఫ్లిక్స్ గుడ్ న్యూస్ చెప్పింది. థియేట్రికల్ రన్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం త్వరలోనే ఓటీటీలోకి అడుగుపెట్టడానికి సిద్ధమైంది.నవంబర్ 19 నుంచి ఈ హారర్ థ్రిల్లర్ నెట్‌ఫ్లిక్స్‌లో అధికారికంగా స్ట్రీమింగ్ కానుంది. కేవలం తెలుగులోనే కాకుండా తమిళం, హిందీ, కన్నడ, మలయాళం భాషల్లో పాన్-ఇండియా లెవెల్‌లో ఐదు ప్రధాన భాషల్లో ఈ చిత్రం డిజిటల్ ప్రేక్షకులను అలరించనుంది. చైత్ర జె ఆచార్, సూర్య రాజ్, చరణ్ లక్కరాజు తదితరులు ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రానికి వెంకీ జీజీ సంగీతం అందించగా, ప్రశాంత్ నీల్ ప్రెజెన్స్ సినిమాపై భారీ హైప్‌ను క్రియేట్ చేసింది.


దాదా వర్సెస్ కాకా..దబిడి దిబిడే!

దాదా వర్సెస్ కాకా..దబిడి దిబిడే! మెగాస్టార్ చిరంజీవి..నటసింహా బాలకృష్ణ ల మాస్ ఇమేజ్ గురించి చెప్పాల్సిన పనిలేదు. ఇద్దరి సినిమాలు పోటా పోటీగా ఒకేసారి రిలీజ్ అయినా? గ్యాప్ తో రిలీజ్ అయిన ఆ రెండు చిత్రాల మధ్య పోలికలు మాత్రం తెరపైకి వస్తుంటాయి. అదే మాస్ డైరెక్టర్లతో పనిచేస్తే ఆ పోలిక పీక్స్ లో ఉంటుంది. తాజాగా అలాంటి సన్ని వేశమే కనిపిస్తోంది. చిరంజీవి కథానాయకుడిగా బాబి దర్శకత్వంలో -కాకా- పక్కా మాస్ కమర్షియల్ ఎంటర్ టైనర్ తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఇద్దరి కాంబినేషన్ లో గతంలో రిలీజ్ అయిన -వాల్తేరు వీరయ్య- తామెంత మాస్ అన్నది నిరూపించారు. - సాయి పల్లవి కెరీర్ లో తొలి 1000 కోట్లు! -కాకా- లో అంతకు మించిన మాస్ యాంగిల్ హైలైట్ కానుంది. అలాగే బాలయ్య హీరోగా గోపీచంద్ మలినేని దర్శకత్వంలో -దాదా- తెరకక్కుతోన్న సంగతి తెలిసిందే. ఇద్దరు గతంలో మాస్ హిట్లు అందుకున్న ట్రాక్ రికార్డు ఉంది. ఈ నేపథ్యంలో -దాదా- లో మాస్ కోణం గత చిత్రాలను మించి ఉంటుందన్నది వాస్తవం. ఈ నేపథ్యంలో ఈ రెండు చిత్రాల మధ్య పోలికలకు తెరపైకి వస్తున్నాయి. ముఖ్యంగా రెండు సినిమాల్లో ఐటం సాంగ్ లు హైలైట్ అవుతున్నాయి. -దాదా-లో బాలయ్య సరసన నర్గీస్ ఫక్రీ ఐటం పాటలో కనిపించనుంది. ఐటం పాటల్లో స్పెషలిస్ట్ అయిన నర్గీస్ నే రంగంలోకి



దించడంతో ఈ పాట రేంజ్ అంతకంతకు పెరుగుతుంది. ఆ పాటలో బాలయ్య స్టెప్ అందుకున్నారంటే? వేరే లెవల్లో ఉంటుంది. ఇక -దాదా- సినిమాలో రితికా సింగ్ ఐటం భామగా నటిస్తుందనే ప్రచారం జరుగుతోంది. ఈ విషయంలో మరింత క్లారిటీ రావాలి. కానీ బాబి-చిరు సినిమాలో ఐటం సాంగ్ అంటే ఆ క్రేజ్ వేరుగా ఉంటుంది. ఐటం భామని పక్కన బెడితే ఆ పాటలో మెగాస్టార్ గ్రేస్ ఎలా ఉంటుందన్నది చెప్పాల్సిన పనిలేదు. అందుకు సరైన జోడీ కుదిరితే గనుక స్వీట్ కావాలా? హాట్ కావాలా? అన్న పాట రేంజ్ లో పేలుతుంది. అలా ఈ రెండు చిత్రాల్లో ఐటం పాటలు అభిమానులకు స్పెషల్ ట్రీట్ ఇవ్వ నున్నాయి. -దాదా- చిత్రం డిసెంబర్ లోనే రిలీజ్ అవుతుంది.

గంటకు వేలల్లో టికెట్ల విక్రయం.. రికార్డులు బద్దలు కొడుతున్న 'అవెంజర్స్: డూమ్స్‌డే'



మార్వెల్ సినిమాటిక్ యూనివర్స్ నుంచి రాబోతున్న మోస్ట్ అవేటెడ్ యాక్షన్ థ్రిల్లర్ 'అవెంజర్స్: డూమ్స్‌డే' సినిమా కోసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులు మార్వెల్ అభిమానులు ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమా విడుదలకు సరిగ్గా నెల రోజులు మాత్రమే సమయం ఉండటంతో, మేకర్స్ ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్స్ ప్రక్రియను ప్రారంభించి బాక్సాఫీస్ వద్ద ప్రకంపనలు సృష్టిస్తున్నారు. అమెరికా కంటే ఒక రోజు ముందే మన దేశంలో ఈ చిత్రం విడుదలవుతుండటం విశేషం.

భారతదేశంలో ఈ భారీ బడ్జెట్ చిత్రాన్ని డిసెంబర్ 17న అత్యంత వైభవంగా గ్రాండ్‌గా థియేటర్లలో రిలీజ్ చేయనున్నారు. అగ్రరాజ్యం అమెరికాతో పాటు ఇతర పాశ్చాత్య దేశాల కంటే మన దేశంలోనే ఈ సినిమా ఒకరోజు ముందుగా ప్రేక్షకుల ముందుకు రానుండటంతో ఇండియన్ మార్వెల్ ఫ్యాన్స్ పండగ చేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే ప్రముఖ ఆన్‌లైన్ టికెటింగ్ ప్లాట్‌ఫామ్స్ అయిన బుక్‌మైషో మరియు డిస్ట్రిక్ట్ యాప్‌లలో అడ్వాన్స్ బుకింగ్స్ అధికారికంగా ఓపెన్ అయ్యాయి. బుకింగ్స్ ప్రారంభమైన క్షణం నుంచే టికెట్ల విక్రయాలు ఊహించని రీతిలో జరుగుతున్నాయి. బుక్‌మైషోలో సగటున గంటకు ఏకంగా 9 వేల టికెట్లు అమ్ముడవుతూ సరికొత్త ట్రెండ్‌ను సృష్టిస్తున్నాయి. ముఖ్యంగా మెట్రో నగరాల్లో వీకెండ్ షోల టికెట్లు నిమిషాల వ్యవధిలోనే హాట్ కేకుల్లా అమ్ముడైపోతున్నాయి.